# సిరి

తెలుగు డిజిటల్ దినపత్రిక

...People Voice | www.siridaily.com

గురువారం, నవంబర్ 13, 2025 | సంపుటి-1 సంచిక-331 పేజీలు-13

The Largest Readers Local Digital Daily


## దేశ సమైక్యతకు ప్రతీక సర్దార్ పటేల్

- ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్
- సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు
- సంగారెడ్డిలో సమైక్యతా పాదయాత్ర
- ఎంపీ రఘునందన్ రావు, కలెక్టర్ పి.ప్రావీణ్య

2






# డీసీసీ ఎంపిక ఎన్నడో?

### అధిష్టానం నిర్ణయం పై ఎదురుచూపులు

3

- పరిశీలకుల నివేదికపై చర్చ
- ఉమ్మడి జిల్లాలో ఆసక్తికర చర్చ

రాష్ట్రంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల నియామక ప్రక్రియ కొలిక్కి వచ్చినట్టేనా అనే చర్చ పార్టీ వర్గాల్లో సాగుతుంది. ఇటీవల పార్టీ పరిశీలకులు క్షేత్రస్థాయిలో పర్యటించి కార్య కర్తల అభిప్రాయాలు సేకరించారు. ఆ నివే దికను జాతీయ నాయక త్వానికి అందించా రు. దీనిపై ఇటీవల ఢిల్లీలోని ఏఐసీసీ కార్యా లయంలో సమావేశం నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క టీపీసీసీ అధ్యక్షుడు మ హేశ్ కుమార్ గౌడ్ పాల్గొని ఏఐసీసీ పరిశీలకులతో నివేదికలపై చర్చించారు. మరికొద్ది రోజుల్లో అధ్యక్షుల పేర్లు ఖరారవుతాయని పార్టీలో ప్రచారం సాగుతుంది.

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)





### అస్తిత్వం కోల్పోతున్న

# మానవత్వం!

- స్వార్థపు చక్రంలో చిక్కుకున్న బంధాలు
- మనుషుల్లో కనుమరుగవుతున్న మానవీయత
- ఆర్థిక సంబంధాలుగా మారిన కుటుంబాలు

5

సృష్టిలో మానవ జన్మకు అత్యున్నత స్థానం కల్పించింది. మానవత్వం ఆలోచించగలిగే జ్ఞానం, నిర్ణయాలు, తీసుకునే శక్తి, ప్రేమించే హృదయం, విచక్షణ ఇవన్నీ మనిషిని ఇతర జీవుల కంటే గొప్పగా నిలబెట్టాయి. కానీ నేడు అదే మానవత్వం కనుమరుగైపోతున్న దశకు చేరుకోవడం విచారకరం. మనిషి మనసును స్వార్థం ఆక్రమించింది. మానవ విలువలు పడిపోతున్నాయి. సంస్కారం కని పించట్లేదు. హృదయం లేని వ్యక్తులు పెరుగు తున్నారు. ప్రతి రోజు మనం చూసే అనేక ఘటనలు మనలో మానవత్వం చనిపో తుందనే వాస్తవాన్ని గుర్తుచేస్తున్నాయి.

(పటాన్ చెరు-సిరి న్యూస్)

# ధాన్యం కొనుగోలు నిర్లక్ష్యం వహించొద్దు

- అన్ని సెంటర్లలో టార్పాలిన్స్ అందుబాటులో ఉంచాలి
- అన్ని మిల్లుల వద్ద ఒక రెవెన్యూ అధికారి ద్వారా పర్యవేక్షణ
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

10



### విద్యార్థులకు అండగా..

# సీజీఆర్

ట్రస్ట్ ద్వారా ఉచిత ఆటో సౌకర్యం

- మంబాపూర్ గ్రామం నుండి గుమ్మడిదల పాఠశాల వరకు
- తల్లిదండ్రుల కోరిక మేరకు ఏర్పాటు చేసిన వైనం
- విద్యార్థుల భవిష్యత్తు బంగారు బాటకు తోడ్పాటు
- సి జి ఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి

4






# దేశ సమైక్యతకు ప్రతీక సర్దార్ పటేల్

- ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్
- సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు
- సంగారెడ్డిలో సమైక్యతా పాదయాత్ర
- ఎంపీ రఘునందన్ రావు, కలెక్టర్ పీ.ప్రావీణ్య










**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 12 (సిరి న్యూస్):** దేశ సమైక్యతకు ప్రతీకగా నిలిచిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా బుధవారం సంగారెడ్డిలో ఐక్యత మార్చ్ ఘనంగా జరిగింది. కేంద్ర యువజన, క్రీడా మంత్రి త్వ శాఖ ఆధ్వర్యంలోని మై భారత్సంస్థ సమన్వయంతో ఐబి నుండి కలెక్టరేట్ వరకు ఈ పాదయాత్ర నిర్వహించారు. వందేమాతరం జైహింద్ నినాదాలతో నగరం మార్మోగింది. ఎంపీ రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంజయ్య, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, యువజన సంఘా ల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తరువాత కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమాన్ని ఎంపీ రఘునందన్ రావు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. వందేమాతరం గీతంతో కార్య క్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ తో పాటు దేశానికి స్వాతంత్రం సిద్ధించిన 100వ సంవత్సరం 2047 వరకు భారత దేశాన్ని విశ్వ గురువుగా నిలపాలని లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ సమైక్యతకు ప్రతీక, ఆయన చూపిన మార్గంలో యువత నడవాలి అన్నారు. స్వాతంత్రం వచ్చిన సమయంలో భారతదేశ 536 సంస్థానాలతో చిన్న చిన్న ముక్కలుగా ఏ ప్రాంతానికి ఆ ప్రాంతం ఉండి ప్రత్యేక రాజ్యాలుగా ఉండేదని ఆ సంస్థానాలన్నిటిని భారతదేశంలో విలీనం చేసిన మహనీయుడు అఖండ భారత నిర్మాత సర్దార్ వల్లభాయ్ పటేల్ అని అన్నారు. అన్ని సంస్థానాలు భారతదేశంలో విలీనమైనప్పటికీ మన హైదరాబాద్ సంస్థానం తోపాటు కాశ్మీర్ భారతదేశంలో విలీనం కాలేదని అన్నారు. హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయడం కోసం ఆపరేషన్ పోలో నిర్వహించి 1948 సెప్టెంబర్ 17వ తేదీన భారతదేశంలో హైదరాబాద్ సంసనాన్ని విలీనం చేసిన ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్ కు దక్కుతుందన్నారు. సంస్థానాల విలీనం ద్వారా అఖండ భారతావని నిర్మించిన ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్ కు దక్కుతుందని అన్నారు. భారతదేశాన్ని ఐక్యంగా, శక్తివంతంగా నిలబెట్టడం మనం దరి బాధ్యత అని అన్నారు. దేశ సమైక్యత వెనుక పటేల్ లాంటి మహనీయుల త్యాగాలు ఉన్నాయని, ఆయన స్ఫూర్తిని ఆచరణలో పెట్టి యువత దేశ సేవలో ముందుండాలని ఈ సంద ర్భంగా ఎంపి రఘునందన్ రావు పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ సర్దార్ పటేల్ దేశ ఏకతకు, సామాజిక సమగ్రతకు చేసిన కృషి అపూర్వం. ఆయన ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకం అని పేర్కొన్నారు. దేశ ఐక్యత, జాతీయ సమగ్రతకు ప్రతీకగా నిలిచిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలను స్మరించుకుంటూ, ప్రభుత్వ అధికారులు ఆయన స్ఫూర్తిని తమ కర్తవ్యాల్లో ప్రతిబింబించాలని పిలుపునిచ్చారు. 1947లో దేశాన్ని ఏకం చేసిన సర్దార్ పటేల్ స్ఫూర్తిని ప్రతి భారత పౌరుడు, ఆయన చూపిన మార్గం నేటి తరానికి మార్గదర్శకమని, అధికారులు ప్రజల్లో దేశభక్తి, ఐక్యతా భావాన్ని నింపేందుకు కృషి చేయాలని నేతలు పిలుపునిచ్చారు. యువతలో దేశభక్తిని పెంపొందించడం కోసం కేంద్ర ప్రభుత్వం ఏక్ బారత్ ఆత్మనిర్భార్ భారత్ పేరట ఈ యూనిటీ మార్చ్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. దేశ సమగ్రత కోసం భావితరాల కు స్వతంత్ర సంగ్రామంలో మహనీయులు చేసిన కృషిని తెలియజెప్పడం కోసం ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. భిన్నత్వంలో ఏకత్వం భారతదేశ బలమని, మన అందరం ఈ దేశానికి వరమని గుర్తిస్తూ సమైక్యతతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమ సమన్వయకర్తగా ఉమ్మడి మెదక్ జిల్లా ఎం.రంజిత్ రెడ్డి, జిల్లా యువజన అధికారి, మై భారత్, మోయాస్ గోల్. జిల్లా యువజన అధికారి ఖాసీం బేగ్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్లు దీపికా, ప్రతిభ, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, వివిధ విద్యాసంస్థల అధ్యాపకులు, విద్యార్థులు, యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.








# డీసీసీ ఎంపిక ఎన్నడో?

## అధిష్టానం నిర్ణయం పై ఎదురుచూపులు

- పరిశీలకుల నివేదికపై చర్చ
- ఉమ్మడి జిల్లాలో ఆసక్తికర చర్చ

**రాష్ట్రంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల నియామక ప్రక్రియ కొలిక్కి వచ్చినట్టేనా అనే చర్చ పార్టీ వర్గాల్లో సాగుతుంది. ఇటీవల పార్టీ పరిశీలకులు క్షేత్రస్థాయిలో పర్యటించి కార్యకర్తల అభిప్రాయాలు సేకరించారు. ఆ నివేదికను జాతీయ నాయకత్వానికి అందించారు. దీనిపై ఇటీవల ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పాల్గొని ఏఐసీసీ పరిశీలకులతో నివేదికలపై చర్చించారు. మరికొద్ది రోజుల్లో అధ్యక్షుల పేర్లు ఖరారవుతాయని పార్టీలో ప్రచారం సాగుతుంది.**

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

### క్షేత్రస్థాయిలో అభిప్రాయ సేకరణ

ఇటీవల ఏఐసీసీ పరిశీలకులు ఉమ్మడి మెదక్ జిల్లాలో పర్యటించిన విషయం తెలిసిందే. రాష్ట్రానికి చెందిన పీసీసీ ప్రతినిధులతో కలిసి వారు క్షేత్రస్థాయిలో పర్యటించారు. జిల్లా అధ్యక్షుడి ఎంపిక విధానంలో జాతీయ నాయకత్వం సూచించిన విధంగా అభిప్రాయ సేకరణ చేశారు. సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల నుంచి వివిధ సామాజిక వర్గాలకు చెందిన ఆరుగురు నేతల పేర్లతో కూడిన నివేదికను అందజేశారు. ఢిల్లీలో ఇటీవల నిర్వహించిన సమావేశంలో ఈ పేర్ల పై రాష్ట్ర నేతలతో ఏఐసీసీ పరిశీలకులు చర్చించారు. ఆయా జిల్లాల్లో ఎలాంటి పరి స్థితులు ఉంటాయి..ఏ సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇవ్వాలి.. అనే అంశాలను రాష్ట్ర నాయకత్వం జాతీ య నాయకత్వంతో చర్చించినట్లు చెబుతున్నారు.

### ఉమ్మడి జిల్లా ఆధారంగా..

జిల్లా నుంచి వివిధ సామాజికవర్గాలకు చెందిన ఆరుగురు నేతల పేర్లు సూచించిన ప్పటికీ ఉమ్మడి జిల్లాలో ఆయా సామాజికవర్గాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా సమతూకం పాటించాలని పార్టీ భావిస్తోంది. ఓ జిల్లాలో ఓసీకి కేటాయిస్తే, మిగతా జిల్లాల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఇతర వర్గాలను పరిగణలోకి తీసుకోనున్నట్లు పార్టీ నాయకులు చెబుతున్నారు. ఇందులో మహిళా ప్రాతినిధ్యాన్ని కూడా పరిశీలిస్తారని అభిప్రాయ పడుతున్నారు. మొత్తంగా ఢిల్లీలో ఈ ప్రక్రియపై చర్చించి ఆయా జిల్లాల వారీగా పేర్లను ఖరారు చేసి వీలైతే ఈనెల చివరి లోగా లేనిపక్షంలో నవంబర్ మొదటి వారంలో డీసీసీ అధ్యక్షులను ప్రకటిస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

### ఐదేళ్ల ప్రాతినిధ్యం..

డీసీసీ అధ్యక్షుడి ఎంపికలో పార్టీ జాతీయ నాయకత్వం దేశ వ్యాప్తంగా ఒకే నియమావళిని అనుసరిస్తుందని పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. ఇప్పటికే కొన్ని రాష్ట్రాల్లో ఆ పద్ధతిలోనే అధ్యక్షుల ఎంపిక జరిగిందని చెప్పుకుంటున్నారు. పార్టీలో కనీసం ఐదేళ్ల ప్రాతినిధ్యం ఉన్న వారికే అధ్యక్షుడి హోదా కల్పిస్తున్నారని, ఈ విషయంలో పార్టీ జాతీయ నాయకత్వం సీరియస్‌గా పరిశీలన చేస్తుందని అంటున్నారు. ఒకవేళ ఇదే జరిగితే పార్టీలో అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు చేరిన పలువురు నాయకుల ఆశలపై నీళ్లు చల్లే పరిస్థితి ఉంది.

# జాతీయ రహదారి విస్తరణ పనుల్లో వేగం పెంచండి

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు, నవంబర్ 12, (సిరి న్యూస్):** మదిన గూడ నుండి సంగారెడ్డి వరకు చేపడుతున్న జాతీయ రహదారి విస్తరణలో భాగంగా పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలో చేపడుతున్న పనులను వేగవంతం చేయాలని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి జాతీయ రహదారుల సంస్థ అధికారులకు సూచించారు. బుధవారం సాయంత్రం పటాన్ చెరు పట్టణం లోని క్యాంపు కార్యాలయంలో సంస్థ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిహెచ్ఇఎల్ చౌరస్తా నుండి రుద్రారం గణేష్ గడ్డ వరకు చేపడుతున్న పనులు నెమ్మదిగా కొనసాగుతున్నాయని తెలిపారు. దీని మూలంగా నిత్యం ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడి వాహనదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నిరంతరం క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. అశోక్ నగర్, బీరంగూడ, రామచంద్రపురం, పటాన్ చెరు పట్టణాల పరిధిలో ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణాల అంశంలో సంయుక్త పరిశీలన చేసిన తర్వాతే నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. నిర్మాణాల నాణ్యత విషయంలో రాజీ పడవద్దని.. ప్రమాణాలకు అనుగుణంగా పనులు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జాతీయ రహదారుల సంస్థ డి ఈ రామకృష్ణ, నిర్మాణ సంస్థ ప్రతినిధులు శాస్త్రి, రమేష్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు అండగా.. సీజీఆర్



## ట్రస్ట్ ద్వారా ఉచిత ఆటో సౌకర్యం

- మంబాపూర్ గ్రామం నుండి గుమ్మడిదల పాఠశాల వరకు
- తల్లిదండ్రుల కోరిక మేరకు ఏర్పాటు చేసిన వైనం
- విద్యార్థుల భవిష్యత్తు బంగారు బాటకు తోడ్పాటు
- సి జి ఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి

**నిత్యం విద్యార్థులు పాఠశాలకు పోవాలంటే నడకయాతన పడే సమయంలో వాళ్ల పాలిట విద్యాజ్యోతిగా ముందుకు వచ్చి ఉచితంగా ఆటో సౌకర్యాన్ని కల్పించడం జరిగింది. నిత్యం ఉదయం, సాయంత్రం వేళలో గ్రామం నుండి పాఠశాల వరకు పాఠశాల నుండి గ్రామం వరకు ఆటో సౌకర్యాన్ని ప్రతి ఏటా ఉచితంగా కల్పిస్తూ విద్యార్థులకు తోడ్పాటు అందిస్తుంది సిజిఆర్ సంస్థ.**

(సిరి న్యూస్, గుమ్మడిదల)

గుమ్మడిదల మండల పరిధిలోని మంబాపూర్ గ్రామం నుండి నిత్యం దాదాపు 40 మంది వరకు విద్యార్థులు పై చదువుల నిమిత్తం గుమ్మడిదల ఉన్నత పాఠశాలకు చేరుకుంటారు. మంబాపూర్ నుండి గుమ్మడిదల ఉన్నత పాఠశాలకు రావాలంటే విద్యార్థులు నిత్యం రెండు చెరువు కట్టల పై నుండి నడిచి రావలసిన పరిస్థితి ఉండేది. మంబాపూర్ గ్రామ శివారు దాటగానే పటేల్ చెరువు, గుమ్మడిదల గ్రామ శివారు వద్దకు రాగానే పోతానుకుంట కట్టలపై నుండి నిత్యం నడుచుకుంటూ పాఠశాలకు వెళ్లేవారు. గ్రామం నుండి రెండు కిలోమీటర్లు విద్యార్థుల పయనం సాగేది. వర్షాలు పడి చెరువులు నిండితే కట్టపై నుండి నడిచిపోవాలంటే విద్యార్థులు భయభ్రాంతులకు గురయ్యేవారు. ఈ మధ్య కురిసిన వర్షాల వల్ల చెరువులు కుంటలు చాలా రోజులు పొంగిపొర్లడంతో విద్యార్థుల చదువులకు ఆటంకాలు కలిగేవి. వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని తల్లిదండ్రుల కోరిక మేరకు మానవతా దృక్పథంతో ఆలోచించి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని ఉద్దేశంతో సి జి ఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి నిత్యం విద్యార్థులకు ఉచితంగా రెండు ఆటోల సౌకర్యాన్ని కల్పించడం జరిగింది. అదేవిధంగా విద్యార్థులకు ఉచిత ఆటో సౌకర్యం కల్పించడంతోపాటు ఆటో నడుపుకునే ఆటో డ్రైవర్ కు జీవనోపాధిని కల్పిస్తున్నాడు. బస్సు సౌకర్యం ఉన్నప్పటికీ విద్యార్థుల సమయానికి అనుకూలంగా లేకపోవడం మూలాన బస్సు సౌకర్యాన్ని వినియోగించుకోలేకపోతున్నారు. బస్సు సౌకర్యం ఉన్నప్పటికీ ప్రధాన రహదారిపై నుండి విద్యార్థులు నడిచిపోవలసిన పరిస్థితి వస్తుంది . వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని గ్రామస్తులు అడిగిన వెంటనే కాదనకుండా ఉచిత ఆటో సౌకర్యాలు కల్పించడం జరిగింది. దీనితో నిత్యం విద్యార్థులు ఆటోలో పోయి వచ్చి విద్యను అభ్యసిస్తున్నారు. ఈ ఉచిత ఆటో సౌకర్యాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటున్నారు.

### జీవనోపాధి పొందుతున్న : ఆటో డ్రైవర్

నిత్యం విద్యార్థులను ఉదయం, సాయంత్రం సమయంలో పాఠశాలకు ఆటోలో తీసుకపోవడం మూలాన జీవనోపాధి పొందుతున్నానని మంబాపూర్ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ యాట భాస్కర్. తెలిపారు. నిత్యం రెండు ఆటోలలో విద్యార్థులను పాఠశాలకు తీసుకురావడం జరుగుతుందని దీనివల్ల జీవనోపాధికి కాస్త ఉపాధి పొందుతున్నామని తెలిపారు.



### పేద విద్యార్థుల విద్యాభ్యాసానికి తన వంతు సహకారం : సి జి ఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



పేద విద్యార్థుల విద్యాభ్యాసానికి తన వంతు సహకారం అందించాలని ఉద్దేశంతో ఆటోల సౌకర్యాన్ని కల్పించడం జరిగిందని సి జి ఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి తెలిపారు. మంబాపూర్ గ్రామంలో విద్యార్థుల ఇబ్బందులను వారి తల్లిదండ్రులు తన దృష్టికి తీసుకురావడంతో వాళ్ళు అడిగిన వెంటనే రెండు ఆటోల సౌకర్యాలను కల్పించినట్లు ఆయన తెలిపారు పేద విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలో విద్యా అభ్యసించలేని పరిస్థితిలో ఉన్నందున వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పై చదువుల నిమిత్తం సౌకర్యం లేకపోవడం మూలాన వారికి తన వంతు తోడుబాటు అందించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు మంచి ప్రతిభను కనపరిచి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆయన కోరారు. గత రెండు సంవత్సరాలుగా ఈ సౌకర్యాన్ని కల్పిస్తున్నారు ఆయన తెలిపారు.



### సిజిఆర్ ట్రస్ట్ కు ధన్యవాదాలు : విద్యార్థులు

మా ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మాకు ఉచిత ఆటో సౌకర్యం కల్పించినందుకు సిజిఆర్ ట్రస్ట్ కు విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు. నిత్యం ఉచిత ఆటో సాకార్యం కల్పించడం వలన ఉదయం గ్రామం నుండి సరైన సమయంలో పాఠశాలకు చేరుకొని విద్యనభ్యస్తున్నామని విద్యార్థులు తెలిపారు. ఈ అవకాశాన్ని ఎల్లప్పుడూ కొనసాగించాలని వారు ఆయనను కోరారు. మంచి విద్యను అభ్యసించి గ్రామానికి మంచి పేరు తీసుకు వస్తామని తెలిపారు.

### సి జి ఆర్ ట్రస్ట్ కు ఎప్పుడు రుణపడి ఉంటామని : తల్లిదండ్రులు



మా విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అడిగిన వెంటనే ఉచిత ఆటో సౌకర్యాన్ని కల్పించి మా విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న సి జి ఆర్ ట్రస్ట్ కు ఎప్పుడు రుణపడి ఉంటామని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. ఈమధ్య కురిసిన వర్షాల వల్ల విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారిని ఈ ఉచిత ఆటో సౌకర్యం వల్ల క్షేమంగా ఇంటికి చేరుకున్నారని వాళ్లు తెలిపారు.

# అస్తిత్వం కోల్పోతున్న మానవత్వం!



- స్వార్థపు చక్రంలో చిక్కుకున్న బంధాలు
- మనుషుల్లో కనుమరుగవుతున్న మానవీయత
- ఆర్థిక సంబంధాలుగా మారిన కుటుంబాలు

**సృష్టిలో మానవ జన్మకు అత్యున్నత స్థానం కల్పించింది. మానవత్వం ఆలోచించగలిగే జ్ఞానం, నిర్ణయాలు, తీసుకునే శక్తి, ప్రేమించే హృదయం, విచక్షణ ఇవన్నీ మనిషిని ఇతర జీవుల కంటే గొప్పగా నిలబెట్టాయి. కానీ నేడు అదే మానవత్వం కనుమరుగై పోతున్న దశకు చేరుకోవడం విచారకరం. మనిషి మనసును స్వార్థం ఆక్రమించింది. మానవ విలువలు పడిపోతున్నాయి. సంస్కారం కనిపించట్లేదు. హృదయం లేని వ్యక్తులు పెరుగుతున్నారు. ప్రతి రోజు మనం చూసే అనేక ఘటనలు మనలో మానవత్వం చనిపోతుందనే వాస్తవాన్ని గుర్తుచేస్తున్నాయి.**

**(పటాన్ చెరు -సిరి న్యూస్):** ఒకప్పుడు కుటుంబం అంటే ప్రేమ, అనుబంధం... కష్టసుఖాల్లో ఒకరికి ఒకరు అండగా ఉండేవారు. కానీ ఇప్పుడు ఆ కుటుంబాలే డబ్బు, ఆస్తి, హక్కుల లెక్కలతో చిన్నాభిన్నం అవుతున్నాయి. ఇటీవల సిద్దిపేట జిల్లాలో జరిగిన సంఘటన దీనికి పరాకాష్ట. తండ్రి మరణించినా ఆస్తి వివాదాల కారణంగా కన్న కొడుకులు అంత్యక్రియలకు కూడా రాకపోవడం మనుషుల్లో క్షీణిస్తున్న మానవత్వానికి నిదర్శనం. ఇలాంటివి నిత్యం ఎక్కడో ఒకచోట జరుగుతూనే ఉన్నాయి. తల్లిదండ్రులు భారమని భావించే ఈ కాలంలో, వారి పింఛన్ , ఆస్తిని మాత్రం తను హక్కుగా కోరే పిల్లలు పెరిగిపోతున్నారు. తమ జీవితాలను త్యాగం చేసిన తల్లిదండ్రులు ఆశ్రమాల్లో, రోడ్లపై అనాథలుగా మిగిలిపోవడం మన సమాజపు విలువలు ఎంతగా దిగజారాయో తెలియజేస్తుంది.

## వ్యక్తులను దూరం చేసిన సాంకేతికత

సాంకేతికత ప్రపంచాన్ని దగ్గర చేసింది. కానీ మనుషులను, వారి హృదయాలను దూరం చేసింది. తమ చుట్టూ ఏదైనా ప్రమాదం జరిగితే, గాయపడిన వ్యక్తి దాదాపు బతుకుల్లో వున్నా కాపాడటానికి ముందుకొచ్చే చేతుల కంటే, వీడియోలు తీసే మొబైల్ ఫోన్లు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇటీవల ఇటువంటి దృశ్యాలు చాలా పెరిగాయి. 'మానవత్వం' ఇప్పుడు 'వైరల్ వీడియో కింద మారిపోయింది. సున్నితమైన హృదయం తెర వెనుక దాక్కుంది. మనిషి జ్ఞానంలో ఎదిగాడు, కానీ విలువల్లో దిగజారిపోయాడు.

## మృతదేహానికి కూడా చోటు లేని ఇల్లు

ఇటీవల శ్రీకాళహస్తిలో జరిగిన రమాదేవి ఘటన ప్రతి ఒక్కరి మనసును కలిచివేసింది. రిటైర్డ్ హెడ్మాస్టర్గా పనిచేసిన మహిళ చివరి కోరిక, తన సొంత ఇంట్లో నుండే తన అంత్యక్రియలు జరగాలని. కానీ ఆమె కోడలు తలుపులు మూసేసి, ఆ మృతదేహాన్ని ఇంట్లోకి రానివ్వలేదు. ఈ సంఘటన మనుషులు ఎంత క్రూరంగా తయారవుతున్నారో చెప్పకనే చెబుతోంది. ఇది మన సమాజపు హృదయంలో పుట్టిన మానసిక దారిద్ర్యానికి అద్దం పడుతోంది. మనసున్న మనిషిగా బతకడం నేర్చుకోవాలి. మానవత్వం ఎక్కడో దొరకదు. అది మనిషి మనసులోనే ఉంటుంది. కానీ స్వార్థంతో మన కళ్ళు మూసుకుని, మార్చుకుంటున్నాం. పిల్లలకు ఆస్తి విలువ కాదు, బంధాల విలువ నేర్పించాలి. విద్య జ్ఞానంతో పాటు మానవ విలువలు కూడా బోధించాలి. ప్రమాదం జరిగినప్పుడు వీడియో తీయడం కాదు, మానవత్వంతో స్పందించడం నేర్చుకోవాలి. చిన్నప్పుడు తల్లిదండ్రులకు మారంగా ఉండలేక ఏడ్చిన పిల్లలు, పెద్దయ్యాక వారినే భారం అనుకోవడం ఎంత మాత్రం సరికాదు. మన ఎదుగుదలకు తమ జీవితాలను త్యాగం చేసిన వారిని బాధ్యతగా చూసుకోవడం, వారికి ఎల్లవేళలా అండగా ఉండడం ప్రతి ఒక్కరి బాధ్యత. మానవత్వం మరిచిన మనిషి ఈ ప్రపంచానికే ప్రమారం. కేవలం 'మనిషిగా' బతకడం కాదు, మనసున్న మనిషిగా బతకడం నేర్చుకుందాం.

## అక్రమ సంబంధాల ఉచ్చులో అమానవీయం

ముక్కు పచ్చలారని పిల్లలను పైశాచికంగా అడ్డు తొలగించి కునేందుకు ఎంతకైనా వెనుకడుగు వేయడం లేదు. అమీన్ పూర్ రాఘవేంద్ర కాలని లో ప్రియుడు అడిగాడని తన ఇద్దరు కొడుకుల ను చంపిన తల్లి కథ ఇంకా ఎవరూ మరచి పోలేదు.

---



# రేషన్ బియ్యం పట్టివేత..

**అమీన్ పూర్, సిరి న్యూస్ :**అమీన్ పూర్ మునిసిపల్ పరిధిలోని సుల్తాన్ పూర్ ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్ వద్ద పోలీసుల తనిఖీలలో భాగంగ GJ25W2997 నెంబర్ గల లారీలో హైదరాబాద్ కాటేదాన్ నుండి గుజరాత్ కు తరలిస్తున్న సుమారు 1094400/ విలువగల 35 క్వింటాళ్ల (పిడిఎస్) రేషన్ బియ్యాన్ని పట్టుకున్న అమీన్ పూర్ పోలీసులు, సివిల్ సప్లై అధికారిని శ్రీనివాస తేజస్వి ఆధ్వర్యంలో లారీని సీజ్ చేసి, డ్రైవర్ పంచ రాజుభాయ్ ను అదుపులోకి తీసుకొని పట్టుబడిన రేషన్ బియ్యాన్ని పటాన్ చేరు సివిల్ సప్లై గోదాం లో భద్రపరిచారు, సివిల్ సప్లై అధికారిని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న అమీన్ పూర్ పోలీసులు.

# బిస్లరి పరిశ్రమలో తొలగించిన కార్మికులను వెంటనే తీసుకోవాలి

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 12 (సిరి న్యూస్):** ట్రేడ్ యూనియన్ యాక్ట్ ప్రకారం యూనియన్ పెట్టుకునే హక్కు కార్మికులకు ఉందని, యూనియన్ పెట్టుకుంటే కార్మికులను ఎట్లా తొలగిస్తారని పాశమైలారం పారిశ్రామిక క్లస్టర్ (సిఐటియు) కన్వీనర్ అతిమేల మాణిక్ అన్నారు. బిస్లరీ పరిశ్రమల్లో తొలగించిన కార్మికులను వెంటనే తీసుకోవాలని ఐడిఏ పాశమైలారంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన చేయడం జరిగింది. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ పాశమైలారం పారిశ్రామిక ప్రాంతంలో ని బిస్లరీ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో ఇటీవల కార్మికులు ట్రేడ్ యూనియన్ యాక్ట్ 1926 ప్రకారం యూనియన్ ను ఏర్పాటు చేసుకున్నారని అన్నారు. యూనియన్ పెట్టుకున్నందుకు యాజమాన్యం కక్షపూరితంగా వ్యవహరిస్తు యూనియన్ లో ఉండొద్దని, యూనియన్ ను రద్దు చేసుకోవాలని 50 రూపాయల బాండ్ పేపర్ పై సంతకాలు చేయాలని కార్మికుల మీద తీవ్ర ఒత్తిడి చేయడం చట్ట విరుద్ధమని అన్నారు. యాజమాన్యం కు కార్మిక శాఖ అధికారులకు పోలీసు అధికారులకు చట్టబద్ధంగా యూనియన్ ఏర్పాటు చేసుకున్నమని తెలియజేసినప్పటికీ కక్షపూరితంగా వేధింపులకు పాల్పడడం తొలగించడం దుర్మార్గమని అన్నారు. చట్టానికి విరుద్ధంగా తొలగించిన కార్మికులను వెంటనే తీసుకోవాలని డిమాండ్ చేశారు.



చట్టాలను ఉల్లంఘిస్తు కార్మిక వ్యతిరేక విధానాలకు కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో పాశమైలారం పారిశ్రామిక క్లస్టర్ నాయకులు రాజు వెంకటేష్ శ్రీనివాస్ దుర్గయ్య బిస్లరీ ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రటరీ శేఖర్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు కోశాధికారి నవీన్ కార్యకర్తలు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.





# చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

- మెదక్ పట్టణ సీఐ మహేష్

**మెదక్ నవంబర్ 12 (సిరిన్యూస్) :**విద్యార్థులు చదువుతో పాటు క్రిడల్లో రానించాలని మెదక్ పట్టణ సీఐ మహేష్ పేర్కొన్నారు.బుధవారం ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి టేబుల్ టెన్నిస్ అండర్ 14 అండర్ 17 బాల బాలికల ఎంపిక మరియు టోర్నమెంట్ స్థానిక గుల్షన్ క్లబ్ లో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాన్ని ఎస్ జి ఎఫ్ కార్యదర్శి పిడి నాగరాజు మరియు గుల్షన్ క్లబ్ సభ్యులు డాక్టర్ కే ప్రభు, మేడి మధుసూదన్, హనుమంతు గారు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్ జి ఎఫ్ కార్యదర్శి ఆర్ నాగరాజు మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లా(సంగారెడ్డి సిద్దిపేట మరియు మెదక్ నుండి 50 మంది బాలురు 35 మంది బాలికలు మొత్తం 85 మంది క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొన్నారు. క్రీడాకారులకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సంగు మల్లేశం విద్యార్థులకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఉమ్మడి జిల్లా స్థాయిలో ఎంపికైన బాలబాలికలు నవంబర్ నెల చివరి వారంలో ఖమ్మంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని అన్నారు.ఈ క్రీడలు స్థానిక గుల్షన్ క్లబ్ వేదికగా నిర్వహించడం గర్వకారణమని మేడి మధుసూదన్ తెలిపారు. డాక్టర్ ప్రభు మాట్లాడుతూ టేబుల్ టెన్నిస్ క్రీడాకారులకు ప్రోత్సాహం అందించడానికి అసోసియేషన్ ఎప్పుడూ అందుబాటులో ఉంటుందన్నారు. ఇండోర్ గేమ్స్ లో మంచి ఆదరణ కలిగిన టేబుల్ టెన్నిస్ కు విద్యార్థిని విద్యార్థులు ఎంపిక చేసుకోవడం గర్వ కారణం అన్నారు.ఇందుకు తల్లిదండ్రులు కూడా ప్రోత్సహించవలసిన అవసరం ఉందన్నారు. బహుమతి ప్రధానోత్సవానికి మెదక్ పట్టణ సిఐ మహేష్ హాజరై మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలను కూడా దినచర్యగా మలుచుకోవాలని విద్యార్థులకు సూచించారు.ప్రభుత్వం ఇప్పటికే అన్ని శాఖలలో 2% స్పోర్ట్స్ రిజర్వేషన్ కోటాను అమలు చేస్తుందన్న విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రస్థాయిలో మంచి నైపుణ్యం కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావాలని సూచించారు.



### విజేతలుగా

అండర్ 17 బాలుర విభాగం లో 1.జి గౌతమ్ కుమార్,2.జి భరద్వాజ్,3. కే చరణ్ లు

అండర్ 17 విభాగం లో బాలికలు 1.పి మవ్య శ్రీ, 2.పి బృహతి, 3.ఎస్ నందిని, లు గెలుపొందరు.

అండర్/14విభాగంలో బాలురు 1. బి ఆయుష్ 2. కే ప్రతీక్ 3.ఎస్ నర్సింగరావు లు.

అండర్/14 విభాగంలో బాలికలు 1.టీ మౌనిక 2. ఎన్ భానుప్రియ 3. పి లాస్య.రానించారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవో మాజీ జిల్లా అధ్యక్షులు శ్యామ్ రావు, పీడీలు వినోద్, హరీష్, ప్రదీప్ రెడ్డి, రాజ్ కుమార్, భవాని, ప్రవీణ్, మనోహర్,లక్ష్మణ్, ప్రభాకర్దే వానంద్ పాల్గొన్నారు.

# మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ విగ్రహావిష్కరణ

**మెదక్ ప్రతినిధి:నవంబర్ 12(సిరి న్యూస్) :** మెదక్ పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో మెదక్ మిల్లీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన భారతదేశ మొదటి విద్యా శాఖ మంత్రి, భారత్ రత్న, ఫ్రీడం ఫైటర్ జానబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ విగ్రహాన్ని మంగళవారం రాత్రి మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్ టి. చంద్రపాల్ ఆవిష్కరించారు అనంతరం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చంద్రపాల్ మాట్లాడుతూ స్వతం త్ర సమరయోధుడు భారతదేశ మొదటి విద్యా శాఖ మంత్రి భారతరత్న ప్రముఖ విద్యావేత్త అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహాన్ని మెదక్ పట్టణంలో ఆవిష్కరించుకోవడం సంతోషంగా ఉందన్నారు.దేశ విద్య వ్యవస్థకు రూపొందించడంలో ముఖ్య పాత్ర పోషించిన గొప్ప వ్యక్తి అబుల్ కలాం అని అన్నారు. ఆయన జయంతి రోజున జాతీయ విద్యా దినోత్సవం గా నిర్వహిస్తారని ప్రతి ఒక్కరికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆదర్శప్రాయుడని అన్నారు జర్నలిజంలో కూడా అప్పట్లోనే హిలాల్ పత్రికను నడిపి ఆ యొక్క పత్రిక ఎడిటర్ గా సేవలందించిన అబుల్ కలాం ఆజాద్ అని ఆయన కొనియాడారు, ఈ కార్యక్రమంలో మిల్లి అసోసియేషన్ సభ్యులు, మాజీ కౌన్సిలర్లు, అన్ని పార్టీల



రాజకీయ నాయకులు ముస్లిం సోదరులు పాల్గొని విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం విజయవంతం చేశారు. ఈ సందర్భంగా చంద్రపాల్ మాట్లాడుతూ స్వతంత్ర సమర యోధుడు భారతదేశ మొదటి విద్యా శాఖ మంత్రి భారతరత్న ప్రముఖ విద్యావేత్త అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహాన్ని మెదక్ పట్టణంలో ఆవిష్కరించుకోవడం సంతోషంగా ఉందన్నారు దేశ విద్య వ్యవస్థకు రూపొందించడంలో ముఖ్య పాత్ర పోషించిన గొప్ప వ్యక్తి అబుల్ కలాం అని అన్నారు ఆయన జయంతి రోజున జాతీయ విద్యా దినోత్సవం గా నిర్వహిస్తారని ప్రతి ఒక్కరికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆదర్శప్రాయుడని అన్నారు జర్నలిజంలో కూడా అప్పట్లోనే హిలాల్ పత్రికను నడిపి ఆ యొక్క పత్రిక ఎడిటర్ గా సేవలందించిన అబుల్ కలాం ఆజాద్ అని ఆయన కొనియాడారు, ఈ కార్యక్రమంలో మిల్లి అసోసియేషన్ సభ్యులు,



మాజీ కౌన్సిలర్లు, అన్ని పార్టీల రాజకీయ నాయకులు ముస్లిం సోదరులు పాల్గొని విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి విజయవంతం చేశారు. మెదక్ ఎమ్మెల్యే తరపున హాజరైన వారికి భోజన ఏర్పాట్లు కూడా చేయబడ్డాయి. ఈ కార్యక్రమంలో మెదక్ మిల్లీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సుజాత అలీసుఫీ మరియు కమిటీ బాధ్యలు మైనారిటీ నాయకులు పాల్గొన్నారు



# కరెంట్ షాక్ వ్యక్తి రైతు మృతి



**చిలిపిచేడ్ నవంబర్ 12 (సిరి న్యూస్)** :చిలిపిచెడ్ మండల కేంద్రంలో గత వారం రోజుల నుండి అనారోగ్యం సమస్యలతో బాధపడుతున్న, చిలిపిచేడ్ గ్రామానికి చెందిన కాళ్ల మనయ్య వయస్సు (50) ఆరోగ్యం బాగుపడడంతో ఆసుపత్రి నుండి ఇంటికి వచ్చిన తర్వాత తనంతట్టు తాను స్నానానికి హీటర్ పెట్టే సమయంలో కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు.మృతి చెందిన వ్యక్తికి భార్య, లక్ష్మి, వారికి ఒక కొడుకు, కూతురు ఉన్నారు. వారి కుటుంబీకులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.




# నిలిపిన స్కూల్ బస్సులో చెలరేగిన మంటలు

- అదుపు చేసిన అగ్నిమాపక సిబ్బంది

**నార్సింగి, నవంబర్ 12 (సిరి న్యూస్) :** పార్కింగ్ చేసిన అక్షర టెక్నో స్కూల్ (రామాయంపేట) బస్సులో ఆకస్మికంగా మంటలు చెలరేగిన ఘటన నార్సింగి పట్టణ కేంద్రంలోని వేణుగోపాల స్వామి ఆలయంలో వద్ద బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రోజు మాదిరిగానే బడి పిల్లలను విడిచి పెట్టిన అనంతరం బస్సు డ్రైవర్ బుధవారం సాయంత్రం కూడా బస్సును వేణు గోపాల స్వామి ఆలయం పక్కనున్న ఖాళీ స్థలంలో నిలిపి వెళ్ళిపోయాడు. సాయంత్రం దాదాపు 7 గం. ప్రాంతంలో బస్సులో నుంచి పొగలు, మంటలు రావడం గమనించిన స్థానికులు మంటలను ఆర్పడానికి ప్రయత్నిస్తూ విషయాన్ని స్థానిక పోలీసులకు తెలిపారు. స్థానిక ఎస్ఐ బీమరి సృజన వెంటనే రామాయంపేట అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించగా అగ్ని మాపక వాహనం సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పి వేసింది. బ్యాటరీ లో సమస్య వల్ల షార్ట్ సర్క్యూట్ జరగడం తో ప్రమాదం జరిగినట్లు పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ప్రాథమిక అంచనా కు వచ్చారు. ఈ సంఘటనలో బస్సు లోపలి భాగం, సీట్లు పూర్తిగా దగ్ధమయి భారీ ఆస్తి నష్టం వాటిల్లింది. అదృష్టవ శాత్తు మంటలు డీజిల్ ట్యాంక్ కు అంటుకోకపోవడం తో పెద్ద ప్రమాదం తప్పింది. ఘటన పై దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సృజన తెలిపారు. మంటలను ఆర్పడం లో లీడింగ్ ఫైర్ ఫైటర్ ప్రవీణ్ కుమార్, నవీన్ గౌడ్, బాబు, శంకర్, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తే ఉపేక్షించేదిలేదు



**మెదక్ ప్రతినిధి, నవంబర్ 12 (సిరి న్యూస్)** :అక్రమ ఇసుక రవాణా చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేదిలేదని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్ స్పష్టం చేశారు.బుధవారం మెదక్ ఎమ్మెల్యే అక్రమ ఇసుక తవ్వకాలకు చెక్ పెట్టేందుకు మెదక్ ఎస్పీ, డీఎస్పీతో పాటు రెవెన్యూ అధికారులకు కూడా ఆదేశాలు జారీచేశానని తెలిపారు. ఇకపై జిల్లాలో అక్రమ ఇసుక తవ్వకాలను అడ్డుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. గత పదేండ్లుగా బీఆర్ఎస్ నేతలు అక్రమ ఇసుక తవ్వకాలు నిర్వహించారని విమర్శించారు. మాజీ మంత్రి హరీష్ రావు కూడా మెదక్ నుండి పెద్ద ఎత్తున ఇసుక దోపిడీ చేశారని ఆరోపించారు. మెదక్‌లో ఎటువంటి అక్రమ కార్యకలాపాలు ప్రోత్సహించబడవని ఎమ్మెల్యే రోహిత్ స్పష్టం చేశారు.



# 14న మెదక్‌లో రన్ ఫర్ యునిటీ పాదయాత్ర

- బీజేపీ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్

**మెదక్ ప్రతినిధి, నవంబర్ 12 (సిరి న్యూస్):** ఈ నెల 14 న మెదక్ లో రన్ ఫర్ యునిటీ పేరిట పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు బీజేపీ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ తెలిపారు. బుధవారం బీజేపీ జిల్లా కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి ఉత్సవాలు పురస్కరించుకొని పాదయాత్ర చేస్తున్నట్లు తెలిపారు.భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు మెదక్ జిల్లా కేంద్రంలో అధికారులు అనధికారులు విద్యార్థులు ప్రజలు పార్టీ నాయకులు ప్రముఖులు కుల సంఘ నాయకులు వ్యాపార వాణిజ్యలు వారు మేధావులతో కలిసి భారీ ర్యాలీ (పాదయాత్ర) మెదక్ జూనియర్ కాలేజ్ నుండి ప్రారంభించి రాందాస్ చౌరస్తా లో ముగుస్తామన్నారు.ఈ ర్యాలీకి ముఖ్యఅతిథిగా మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ లు హాజరువుతున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీలో అన్ని వర్గాలు సమన్యాయం చేస్తూ రాజకీయాలకు మతాలకు అతీతంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు భారతదేశానికి చేసిన సేవలను గుర్తుతెచ్చుకుంటూ వారి 150 సంవత్సరాల జయంతి సందర్భంగా ఈ యొక్క ర్యాలీని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బచ్చురాజుపల్లి శ్రీనివాస్ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ గౌడ్ జనగామ ప్రబారి కొంసాని నందా రెడ్డి జిల్లా కార్యదర్శి బాదే బాలరాజు మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం ఎల్ ఎన్ రెడ్డి ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్ జిల్లా నాయ కులు బాలరాజ్ సిద్దిరాములు యువమోర్చా నాయకులు శ్రీనివాస్ గౌడ్ మండల అధ్యక్షులు నాయిని ప్రసాద్, శ్రీనివాస్, నవీన్ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శులు ఆంజనేయులు, శ్యామ్, ప్రవీణ్ రాజ్ మండల నాయకులు నగేష్ పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు కృషిచేయాలి

- బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి
- సోషల్ మీడియా నమ్మి పిల్లలు మోసపోవద్దు
- డీడబ్ల్యూవో హేమ భార్గవి
- బాల్య వివాహాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి
- ఎంపీడీవో మధులత



**నర్సాపూర్ నవంబర్ 12 (సిరి న్యూస్)** : బాల్య వివాహాల నిర్మూలన, పిల్లలు అభివృద్ధి పై మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నర్సాపూర్ లో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా DWO హేమ భార్గవి మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగకుండా గ్రామాలు, తండాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని బాల్యవివాహాలు జరగకుండా చూడాలన్నారు, బాల్య వివాహాలు జరిగితే అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు పంచాయతీ కార్యదర్శుల బాధ్యతని హెచ్చరించారు. మెదక్ జిల్లాను బాల్యవివాహాలు లేని జిల్లాగా మార్చాలని బాల్య వివాహాలను అరికట్టాల్సిన బాధ్యత అందరిపై ఉంది అన్నారు. పిల్లలు అందరూ బడిలో ఉండాలి పిల్లల చేత పనిచేయడం నేరమని తెలిపారు. కిశోర బాలికలకు సంబంధించిన పూర్తి వివరాలు అంగన్వాడి టీచర్ల వద్ద ఉండాలన్నారు. కిషోర్ బాలికలు ఎక్కడ చదువుతున్నారు, ఏం చదువుతున్నారు, ఏం చేస్తున్నారు అనే విషయం తప్పనిసరిగా సేకరించాల ని సూచించారు. ప్రతి ఇంటిలో తల్లిదండ్రులకు గ్రామ సంఘాల ద్వారా ఎక్కువ అవగాహన కల్పించాలని అన్నారు అనంతరం నర్సాపూర్ ఎంపీడీవో మధులత మాట్లాడుతూ గ్రామాలలో తండాల్లో బాల్య వివాహాల నిర్మూలనకు అన్ని శాఖల అధికారులు సహకరించాలని తెలిపారు. చట్టాలపై అవగాహన గ్రామ స్థాయిలో విసీపీసీ ద్వారా అవగాహన కల్పిం చాలని, ప్రతి పాఠశాలలో అవగాహ న కల్పించడం అవసరమని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ,Ri, ఐసిడిఎస్ మండల సూపర్ వైజర్ సరళ, కవిత , లక్ష్మి నర్సమ్మ, మెడికల్ ఆఫీసర్. ఐకెపి ఉద్యోగులు అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు పంచాయతీ కార్యదర్శులు సఖి,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చిలిపి చెడు పాఠశాలల్లో కరువైన కనీస వసతులు

- మరుగుదొడ్లు త్రాగునీరు కూడా లేని పరిస్థితి
- పట్టించుకోని విద్యాశాఖ సిబ్బంది అధికారులు

**చిలిపి చెడు నవంబర్ 12, సిరి న్యూస్)** :చిలిపి చెడు మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ దీటుగా తీర్చిదిద్దామని గత ప్రభుత్వాలు ప్రస్తుత ప్రభుత్వం ప్రచారం చేసుకోవడమే సరిపోతుందని కార్పోరేట్ స్థాయి పక్కన పెడితే కనీస మౌలిక వసతులు కల్పించనిప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ దీటుగా తీర్చిదిద్దామని గత ప్రభుత్వాలు ప్రస్తుత ప్రభుత్వం ప్రచారం చేసుకోవడమే సరిపోతుందని కార్పోరేట్ స్థాయి పక్కన పెడితే కనీస మౌలిక వసతులు కల్పించి విద్యార్థులు అవసలు తీర్చితే చాలు అంటున్నారు. చిలిపిచేడ్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో డాంబికాలు పలకడంతో తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపిస్తే అర్థ వార్షికం పూర్తి అయినా కూడా తమ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలల్లో పిల్లలకు కనీసం వసూలు అయిన మరుగుదొడ్లు,తాగునీరూ కూడా అందివ్వని దుస్థితి ఏర్పడింది ప్రభుత్వం వద్దు ప్రైవేటు ముద్దు అన్నట్లుగా విద్యార్థులు ఒక్కొక్కరు టీసీలు తీసుకొని వెళ్ళిపోతున్న పరిస్తితి నెలకొందని టీసీలు ఇస్తున్నారే కానీ కనీసం మౌలిక వసతులు నాకు చొరవ తీసుకోకుండా అధికారులు వ్యవహరిస్తున్న తిరుపతి మండిపడుతున్నారు. గ్రామస్తులు చిలిపి చెడు మండల కేంద్రంలో కొత్తగా నిర్మించిన అటువంటి టాయిలెట్ రూమ్, మరుగుదొడ్ల రూమ్ కట్టి పెట్టారు. కానీ విద్యార్థులు అక్కడికి వెళ్లకుండా బయటకి వెళ్తున్నారు. మధ్యాహ్న భోజనం సమయంలో కూరలు, కూరలు బాగోలేక విద్యార్థులు ఇంటి నుండి ప్లాస్టిక్ డబ్బాలో కూరలు తీసుకువెళ్తున్నారు. ఆ సమయంలో స్కూల్లో తాగడానికి వాటర్ లేక ఇంటి నుండి బాటిల్ లో తెచ్చుకుంటున్నారు. విద్యార్థులు బయటకు రావడంతో కోతుల, భయంతో విద్యార్థులు ఒకరికొకరు చేతులు పట్టుకొని టాయిలెట్ కి వెళ్తున్నారు. ఇకపైన అధికారులు స్పందించి మరుగుదొడ్లు, టాయిలెట్లు గదులు బాగు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# విద్యుత్ షాక్ తో రైతు మృతి




**వెల్దుర్తి నవంబర్ 12, ( సిరి న్యూస్)** : వెల్దుర్తి మండలం శెట్టుపల్లి కలాన్ గ్రామంలో బుధవారం రైతు పైసా కిషన్ తండ్రి లక్ష్మయ్య వయసు 63 సంవత్సరాలు గల రైతు ఉదయం పొలం వద్ద కు వెళ్లి వస్తాను అని ఇంట్లో చెప్పి చాలా సమయం వరకు రాకపోవ డ ంతో. అ నుమాన ం వచ్చిన కుటుంబ సభ్యులు పలుమార్లు ఫోన్ చేయగా సమాధానం ఇవ్వకపోవడంతో తన కుమారుడగు పైస హరీష్ వెళ్లి చూడగా స్టార్టర్ డబ్బా కు చేతులు అనుకోని గాయం ఉన్నది గమనించిన హరీష్ అక్కడే కొద్ది దూరం లో ఉన్న పక్క పొలం వారి సహాయంతో తన తండ్రిని ఎంత పిలిచినా పలక క పోవడంతో బోర్ స్టార్టర్ ను రిపేర్ చేస్తుండగా ప్రమాద వశాత్తు కరెంట్ షాక్ గురై అక్కడికక్కడే మరణించినట్టు తెలిపారు. ఈ విషయమై వెల్దుర్తి మండల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కిసాన్ యాప్‌తో ఎంతో ప్రయోజనం



**అల్లాదుర్గం. (నవంబర్ 12 (సిరి న్యూస్)** : పత్తి రైతులకు కాపాస్ కిసాన్ యాప్ తో రైతులకు ఎంతో ప్రయోజనమని మండల వ్యవసాయ అధికారి రాజేష్ తెలిపారు. మండల పరిధిలోని గడి పెద్దాపూర్, ముస్లాపూర్, వెంకట్రావుపేట్ గ్రామాల లో బుధవారం రైతులకు యాప్ వల్ల జరిగే లాభాలను వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులుస్లాట్ బుక్ చేసుకొని పత్తి కొనుగోలు కేంద్రం లో నేరుగా పత్తి పంటను విక్రయించ వచ్చని, అందులో భాగంగా కపాస్ కిసాన్ యాప్' అనేది పత్తి రైతులు తమ పంటను విక్రయించడానికి, స్లాట్ బుక్ చేసుకోవడానికి ఉపయోగపడే ఒక యాప్. దీనిని ప్లేస్టోర్ నుండి డౌన్ లోడ్ చేసుకుని, ఏ మార్కెట్ లో అమ్మాలనుకుంటున్నారో ఎంచుకుని స్లాట్ బుక్ చేసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు నవీన్,అమృత్ విట్టల్, మరియు ఆయా గ్రామల రైతు లు పాల్గొన్నారు.



- శ్రీరాంనగర్ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్
- స్థానిక సమస్యలు పరిశీలన

# సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి

**పటాన్ చెరు, నవంబర్,12, (సిరి న్యూస్):** కాలనీలలో నెలకొన్న సమస్యలను ఎప్పటి కప్పుడు పరిష్కరించే దిశగా నిరంతరం కృషి చేస్తున్నామని 113 వ డివిజన్ పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ అన్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధి లోని శ్రీ రాంనగర్ కాలనీలో బుధవారం ఉదయం పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ స్థానిక కాలనీ వాసులతో కలిసి కాలనీలో పర్యటించి, స్థానిక సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీల లో డ్రైనేజీ సమస్య, రోడ్ల మధ్యలో గల గుంతల సమస్య, మ్యాన్ హోల్స్ పైన మూతలు డ్యామేజ్, కాలనీలో అక్కడక్కడ పేరుకున్న చెత్త మొదలగు సమస్యలను పరిశీలించిన కార్పొరేటర్ జిహెచ్ఎంసి అధికారులతో మాట్లాడి ప్రతి సమస్యను సత్వరమే పరిష్కరిస్తామని తెలిపారు. కాలనీలలో అక్కడక్కడ పేరుకు పోయిన చెత్తను చూసి వెంటనే జిహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికులను పురమాయించి, తొలగింపజేస్తామని తెలిపారు. కాలనీ లలో మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని, అందు కొరకు అన్ని శాఖల వారితో కలిసి నిరంతరం కృషి చేస్తున్నామని కార్పొరేటర్ కాలనీ వాసులకు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ప్రకాష్ రావు గారు, మాజీ వార్డ్ మెంబర్ వీరారెడ్డి, దేవేందర్ రెడ్డి, యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.






# వృద్ధురాలి మెడ నుంచి 4తులాల బంగారం అపరాహన



**అందోల్ నవంబర్ 12 (సిరిన్యూస్):** అందోల్ జోగిపేట వృద్ధురాలి మున్సిపాలిటీ పరిధిలో సత్య సాయి కాలనీలో ఇంట్లోకి ప్రవేశించి వృద్ధురాలి కంట్లో కారం చల్లి ఆమె మెడలోని నాలుగు తులాల బంగారు పుస్తెలతాడు చైన్ స్నాచార్ ఎత్తుకెళ్లిన ఘటన జోగిపేటలో బుధవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. శంకరంపేట మానెమ్మ అనే వృద్ధురాలు తన కూతురు వెంకటలక్ష్మి ఇంట్లో నివాసం ఉంటుంది తల్లి కూతుర్లు ఇంట్లో ఉన్న సమయంలోనే ఇంట్లోకి దుండగుడు ప్రవేశించి వృద్ధురాలి కంట్లో కారం చల్లి దోచుకెళ్లారు. అడ్డుకోబోయిన వారిని తప్పించుకొని పారిపోయారు. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు కాసేపటికి వృద్ధురాలు ఇంటికి చేరుకున్న పోలీసులు జోగిపేట సిఐ అనిల్ కుమార్ ఎస్సై పాండు విచారణ చేపడుతున్నారు.

## యూనివర్సిటీలలో ఎన్నికల నిర్వహించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎర్రోళ్ల మహేష్



**అందోల్ నవంబర్ 12 (సిరిన్యూస్) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులకు రాజకీయ చైతన్యం కావాలని ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా చేసిన ప్రకటనకు అనుగుణంగా యూనివర్సిటీలలో విద్యార్థి సంఘం ఎన్నికల నిర్వహించాలని ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు ఎర్రర్ మహేష్ డిమాండ్ చేశారు. మాజీ ప్రధాన ఎన్నికల కమిషనర్ జేఎం లింగ్డో కమిటీ చెప్పిన విధంగా రాష్ట్రంలోని స్టేట్ యూనివర్సిటీలలో పాటు అన్ని విద్యాసంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని కోరారు. కేరళ రాష్ట్ర ప్రభుత్వం స్కూల్లలో పార్లమెంటు ఎన్నికలు జరుగుతోందని అదేవిధంగా ఇక్కడ కూడా స్కూల్లకు ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎర్రోళ్ల మహేష్ డిమాండ్ చేశారు.

# సంగారెడ్డిలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం



**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 12 (సిరి న్యూస్):** అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం సంగారెడ్డిలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా పోస్టర్స్ ఆవిష్కరించడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లలితా కుమారి మాట్లాడుతూ ఈనెల 12 నుండి 19 వరకు వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాలు జరుగుతాయని తెలియజేశారు. ఈ ఉత్సవాలలో సీనియర్ సిటిజన్స్ అందరూ పాల్గొనాలని తెలియజేశారు. తల్లిదండ్రులు వయోవృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం 2007, సీనియర్ సిటిజన్ కొరకు ఏర్పాటు చేయబడిందని తెలియజేశారు. ఈ సంక్షేమ చట్టం గురించి అందరూ అవగాహన కలిగి ఉండాలి అందరికీ తెలియజేయాలని కోరారు. సమాజంలో తల్లిదండ్రులు పిల్లల వలన ఎదుర్కొంటున్న సమస్యల కొరకు వృద్ధుల పోషణ మరియు సంరక్షణ కొరకు ప్రత్యేకమైనటువంటి టోల్ ఫ్రీ నెంబర్ 14567 ఏర్పాటు చేయబడింది. ఈ టోల్ ఫ్రీ నెంబర్ ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ సూర్య రావు, వయో వృద్ధుల, దివ్యాంగుల శాఖ సీనియర్ అసిస్టెంట్ వెంకటేశం, వయోవృద్ధులు, దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్స్ శాఖ ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి సతీష్, జిల్లా బాలల సంరక్షణ అధికారి రత్నం కమ్యూనిటీ ఎడ్యుకేటర్ ఉమేరా సహిష్ట, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సభ్యులు విజయ రావు, అశోక్ కుమార్ సంగయ్య కృష్ణ సత్తయ్య నరసింహారెడ్డి, ఖాదర్ మైనుద్దీన్ పాల్గొన్నారు.

## సంగారెడ్డి శిశుగృహా, సఖి సెంటర్ ను తనిఖీ చేసిన జడ్జి సౌజన్య

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 12 (సిరి న్యూస్):** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.భవానిచంద్ర ఆదేశాల ప్రకారం బుధవారం శిశు గృహా, సఖి నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య తనిఖీ నిర్వహించటం జరిగినది. ఈ తనిఖీలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.సౌజన్య మాట్లాడుతూ పిల్లలకు అన్నిచట్టలపైనా అవగాహనా ఉండాలి అన్నారు. అందరు క్రమశిక్షణగా ఉండాలి అన్నారు. పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. అదేవిధంగా వారి యొక్క బాగోగులను కూడా చూడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి అని తెలిపారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించండి అన్నారు. మంచి చదువులు చదివి ఉన్నత ఎదుగుదల ఎదగాలని అన్నారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులు న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించగలరు.



# ప్రజా సమస్యలపై నిజాయితీగా పోరాడేది సీపీఎం



**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 12 (సిరి న్యూస్):** ప్రజా సమస్యలపై నిజాయితీగా పోరాడేది సిపిఎం పార్టీ ఒక్కటేనని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. సంగారెడ్డి జిల్లా జైలులో రిమాండ్ ఉన్న సిపిఎం సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరిని, బుచ్చి రెడ్డి లను సిపిఎం పార్టీ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా మద్దూరు మండలంలోని పలు సమస్యలపై జనరల్ బాడీలో ప్రశ్నించిన ఆలేటి యాదగిరి పై పోలీస్ లు యస్ సి యస్ టీ కేసు పెట్టి సంగారెడ్డి జైలుకు తరలిచ్చారని అన్నారు. ప్రజా ఉద్యమాలలో ఇలాంటి కేసులు సహజమని సిపిఎం నాయకులు ఎల్లప్పుడు కేసులకు వెనకాడరని అన్నారు. సిపిఎం నాయకులు ఎల్లప్పుడు ప్రజా సమస్యలే ధ్యేయంగా పనిచేస్తారని అక్రమ కేసులతో ప్రజా పోరాటాలను ఆపలేరని వారు అన్నారు. జైలు ములాకాత్ కలిసిన వారిలో సిపిఎం పార్టీ మద్దూరు మండల కార్యదర్శి ఎండి.షఫీ, మండల కమిటీ సభ్యులు బేజాడి మల్లారెడ్డి, సుంకోజ్ ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

# పాఠ్యాంశాలను వివరించేందుకు టీఎల్ఎం ఉపయోగించాలి




**సదాశివపేట. నవంబర్ (సిరి న్యూస్) :** సదాశివపేట మండలంలోని ఉన్నత పాఠశాల కోనాపూర్,ప్రాథమికోన్నత పాఠశాల మెల్గిరిపేట,ప్రాథమిక పాఠశాలలు ఆరూర్ కోనాపూర్ లను సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.ప్రాథమికోన్నత పాఠశాల మెల్గిరిపేట లో 4వ తరగతి విద్యార్థులకు గణితం ను బోధనా అభ్యాస సామాగ్రి (టి.ఎల్.ఎం) ను ఉపయోగించి వివరించినారు. విద్యార్థులు తెలుగులో పద్యాలు చదివినారు. పాఠశాల హెచ్.ఎం మరియు టీచర్ కు అభినందనలు. ఇదే విధంగా మండలంలోని పాఠశాలలో టీచర్స్ బోధన అభ్యసన సామాగ్రి (టి.ఎల్.ఎం) ను ఉపయోగించి పాఠ్యాంశాలను వివరించినట్లయితే విద్యార్థులు సులభంగా పాఠ్యాంశాన్ని అర్థం చేసుకుని, నేర్చుకోగలుగుతారు. ప్రాథమిక పాఠశాల ఆరూర్ లో 5వ తరగతిలో విద్యార్థులకు ఇంగ్లీష్ విషయాన్ని చక్కగా వివరించినారు. ప్రాథమిక పాఠశాల కోనాపూర్ లో అక్షయపాత్ర మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు, రుచి చూడడం జరిగిందని తెలిపారు. ఉన్నత పాఠశాల కోనాపూర్ లో 9వ తరగతి విద్యార్థులకు భౌతిక శాస్త్రం విషయాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల హెచ్.ఎం లు సుధాకర్,భాగ్య, కృష్ణవేణి, పద్మ, టీచర్స్, సిఆర్పిలు మల్లేశం,రాజేశ్వర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# గీతం ఆర్కిటెక్చర్ స్కూల్‌ను సందర్శించిన పాఠశాలల విద్యార్థులు




- పాల్గొన్న కేంద్రీయ విద్యాలయం (గోల్కొండ, బోయిన్‌పల్లి), సంగారెడ్డి లోని సెయింట్ ఆంథోనీ కళాశాలలు

**పటాన్ చెరు, నవంబర్ 12 (సిరి న్యూస్) :** విద్యాపరమైన ప్రోత్సాహక కార్యక్రమంలో భాగంగా, కేంద్రీయ విద్యాలయం (గోల్కొండ, బోయిన్ పల్లి)లతో పాటు సంగారెడ్డి లోని సెయింట్ ఆంథోనీ జూనియర్ బాలికల కళాశాల విద్యార్థులు ఇటీవల హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ను సందర్శించారు. ఓపెన్ హౌస్ లో భాగంగా, సందర్శించడానికి వచ్చిన 11, 12 వ తరగతి విద్యార్థులకు ముఖాముఖి ప్రదర్శనల ద్వారా నిర్మాణ అభ్యాసం పై సృజనాత్మక, లోతైన అవగాహనను కల్పించారు. గీతం ఆర్కిటెక్చర్ అధ్యాపకులు, విద్యార్థులతో వారు మాట్లాడి, స్టూడియో సంస్కృతి, డిజైన్ ప్రక్రియలు, సృజనాత్మక సమస్య పరిష్కారంపై విలువైన సమాచారాన్ని పొందారు. ఈ సందర్శన ఉత్సుకతను రేకెత్తించడంతో పాటు యువ అభ్యాసకులలో ఆర్కిటెక్చర్ ను సృజనాత్మక, విద్యాపరమైన అంశంగా ఎంపిక చేసుకోవడానికి ప్రేరణనిచ్చింది. వారి ఉత్సాహ భరితమైన




భాగస్వామ్యం డిజైన్ ఆధారిత విభాగాల పై పెరుగుతున్న ఆసక్తిని, అనుభవ పూర్వక అభ్యాస విలువను ప్రతిబింబించింది. తదుపరి తరం డిజైనర్లు, ఆవిష్కర్తలను ప్రేరేపించడానికి గీతం యొక్క నిబద్ధతను ఈ చొరవ చాటి చెబుతోంది.



# పాఠశాల ప్రాంగణాన్ని శుభ్రం చేసిన యువసేన సభ్యులు



**పెద్ద శంకరంపేట, నవంబర్ 12: (సిరి న్యూస్) :** చిన్నపాటి వర్షం కురిసినా జిల్లా పరిషత్ పాఠశాల ప్రాంగణం బురదమయం అవుతూ విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిని పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు గ్రామ పెద్దలకు తెలియజేశారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే ముందుకు వచ్చిన మురళి పంతులు ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా సొంత డబ్బులతో పాఠశాల ప్రాంగణంలో చదును పనులు చేపట్టారు. ప్రాంగణం నేల గట్టిగా ఉండే విధంగా స్టోన్ చిప్స్ వేసి, జారకుండా, విద్యార్థులు క్రీడలు ఆడుకునేలా సదుపాయం కల్పించారు. అదనంగా, పిచ్చి మొక్కలను శుభ్రం చేసి ప్రాంగణాన్ని పరిశుభ్రంగా మార్చారు. మురళి పంతులు యువసేన సేవాభావంతో పాఠశాల రూపురేఖలు మారడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ యువసేనకు అభినందనలు తెలిపారు.

# జాప్యం లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

- మండల రెవెన్యూ అధికారి శ్రీనివాస్



**వెల్దుర్తి నవంబర్ 12, (సిరి న్యూస్) :** రైతులు తెచ్చిన ధాన్యాన్ని జాప్యం లేకుండా కొనుగోలు చేయాలని వెల్దుర్తి మండల తహసిల్దార్ శ్రీనివాస్ అన్నారు. బుధ వారం వెల్దుర్తి మండలం లోని పలుగ్రామ లలో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ధాన్యాన్ని 17 శాతం తేమ వచ్చే విధంగా ఆరబెట్టుకొని ,తాలు లేకుండా మిషన్‌లో తూర్పార పట్టాలన్నారు. క్వింటాకు ఏగ్రేడ్ రూ.2389లు, బిగ్రేడ్ రూ.2369 మద్దతు ధర పొందాలన్నారు. రైతులు తెచ్చిన ధాన్యాన్ని వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల ధాన్యాన్ని మిల్లులకు పంపినట్లయితే, యాజమాన్యం కొరివి పెట్టకుండా చూడాలని కోరారు. రైతులను ఇబ్బందుల గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తాహసిల్దార్ శ్రీనివాస్, ఆర్ ఐ నర్సింగ్ యాదవ్, వెంకటరమణ,రైతులు, తదితరులు పాల్గొన్నారు

# రేషన్ బియ్యం పట్టివేత



**తూప్రాన్ నవంబర్ 12 సిరి న్యూస్) :** తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని కరీంగూడా వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా బుధవారం రోజు రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న లారీని పట్టుకున్న తూప్రాన్ పోలీసులు లారీలో 32 టన్నుల రేషన్ బియ్యం ఉన్నట్లు అంచనా వేశారు.. పాషా మైలారం నుండి మహారాష్ట్రకు వెళుతున్న లారీ లారీ డ్రైవర్ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు విచారణ తరువాత సివిల్ సప్లై అధికారులకు అప్పగిస్తామని చెప్పిన ఎస్ ఐ శివానందం వాహనాల తనిఖీలు పాల్గొన్న ఎ ఐ 2 యాదగిరి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

# యువకున్ని తండ్రికి అప్పగించిన పోలీసులు




**మనోహరాబాద్, నవంబర్ 12. సిరి న్యూస్) :** కుటుంబ సభ్యులతో గొడవ పడి ఇంటి నుండి వచ్చిన ఒక యువకుడు అనుమానస్పదంగా సంచరిస్తుండడంతో పోలీసులు పట్టుకొని వివరాలు సేకరించి తండ్రికి అప్పగించిన సంఘటన బుధవారం మండలంలోని ముప్పిరెడ్డి పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై సుభాష్ గౌడ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బుధవారం మండలంలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామంలో కార్డెన్ సెర్చ్ లో భాగంగా తనిఖీలు నిర్వహించగా ఒక యువకుడు గ్రామంలో అనుమానస్పదంగా సంచరించడంతో అనుమానం వచ్చి పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించామన్నారు. అతన్నీ విచారించగా అతని పేరు సుగురు రామానాయుడు ఆంధ్ర ప్రదేశ్ లోని నంద్యాల జిల్లా ప్యాపల్లి మండలం ఓబుల దేవరపల్లి గ్రామ వాసిగా వివరాలు తెలిపారు అన్నారు. ఆ యువకుడు తన కుటుంబ సభ్యులతో గొడవపడి స్వగ్రామం విడిచి ఇక్కడికి వచ్చి అనుమానస్పదంగా సంచరిస్తున్నాడని అన్నారు. తన తండ్రి వెంకటేష్ కు సమాచారం ఇవ్వడంతో అతని తండ్రి పోలీస్ స్టేషన్ కు వచ్చారు. పూర్తి వివరాలు సేకరించి అతని కుమారున్ని తండ్రికి అప్పగించామని ఎస్సై తెలిపారు. తమ కుమారుని అప్పగించినందుకు కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.





# ధాన్యం దిగుమతి చేయడంలో మిల్లర్లు వేగం పెంచాలి

- తహసీల్దార్ తరచూ రైస్ మిల్లును తనిఖీ చేయాలి
- వడ్లు అమ్మిన రైతుకు ఇబ్బందులు లేకుండా సకాలంలో డబ్బులు అందేలా చర్యలు
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- సత్య సాయి రైస్ మిల్, వరిగుంతం ఫ్యాక్స్ కొనుగోలు కేంద్ర పరిశీలనలో కలెక్టర్ వెల్లడి

**కొల్చారం నవంబర్ 12 (సిరి న్యూస్) :** వడ్లు అమ్మిన రైతులకు ఇబ్బందులు లేకుండా సకాలంలో డబ్బులు జమ అయ్యేవిధంగా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. కొల్చారం మండలంలో బుధవారం విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ ముందుగా సత్య సాయి రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల నుండి ఎన్ని లారీల ధాన్యం పంపించారు, వాటిని ఎప్పుడు దిగుమతి చేసుకున్నారు. వంటి అంశాలను ఆయన క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించారు. ఈ తనిఖీలో ధాన్యం సేకరణ, నిల్వ ప్రక్రియలపై ఆయన ఆరా తీశారు. రైస్ మిల్లులో ధాన్యం దించుకుంటున్న విధానాన్ని పరిశీలించారు. ఏ లారీ కూడా 24గంటలకు మించి వెయిటింగ్ లో ఉండకూడదని అందుకు తగ్గట్టు గా రైస్ మిల్లర్లు హమాలీలని ఏర్పాటు చేసుకోవాలన్నారు.అనంతరం వరిగుంతం ఫ్యాక్స్ కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి కొనుగోలు నిర్వహణ తీరు సంబంధిత వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు జిల్లాలో 82 వేల 481 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని21,277 మంది రైతులకు గాను 54 కోట్ల 52 లక్షల రూపాయలను రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. రైతులు అహర్నిశలు కాయ కష్టం చేసి పండించిన పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్మి మద్దతు ధర పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు పంపించడం జరుగుతుందని మిల్లర్లు సహకరించి త్వరితగతిన ధాన్యాన్ని దిగుమతి చేసుకొని వెంటనే లారీలను పంపించాలని సూచించారు. వడ్లు అమ్మిన రైతుకు ఇబ్బందులు లేకుండా సకాలంలో డబ్బులు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తెచ్చాక నిబంధనల ప్రకారం.. తేమ, తాలు చూసుకొని వెంటనే తూకం చేయాలని సూచించారు. అంతేకాకుండా రైతులు ఇబ్బందులు లేకుండా అవసరమైన అన్ని వివరాలు సేకరించి వాటి ఆధారంగా రైతుకు సంబంధించిన ధాన్యం వివరాలు ఆన్లైన్ లో అప్లోడ్ చేసి త్వరగా డబ్బులు అకౌంట్ లో పడే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు నాణ్యమైన ధాన్యం విషయంలో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో , డిప్యూటీ తాసిల్దార్ నాగవర్ధన్, రెవెన్యూ సిబ్బంది, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు..



# ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం వహించొద్దు

- అన్ని సెంటర్లలో టార్పాలిన్స్ అందుబాటులో ఉంచాలి
- అన్ని మీల్లుల వద్ద ఒక రెవెన్యూ అధికారి ద్వారా పర్యవేక్షణ
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ నవంబర్ 12 (సిరిన్యూస్) :** జిల్లాలో కొనుగోలు కేంద్రాల నిర్వహణపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్లో కొనుగోలు కేంద్ర నిర్వాహణపై అదనపు కలెక్టర్ నగేష్ తో కలిసి సివిల్ సప్లై మార్కెటింగ్, వ్యవసాయ, సహకార శాఖ, డి ఆర్ డి ఏ, అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పలు సూచనలు చేస్తూ ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని అధికారులు నిత్యం క్షేత్రస్థాయిలో పర్యటించి పర్యవేక్షించాలని, జిల్లాలో ప్రస్తుతం వాతావరణ అనుకూల ప్రభావంగా ఉన్నందున కొనుగోలు వేగం పుంజుకుని రైతులకు లబ్ధి చేకూర్చాలన్నారు. 69 రైస్ మిల్లుల వద్ద ఒక రెవెన్యూ ఆఫీసర్ నియమించి లారీల దిగుమతి పర్యవేక్షణ చేసే విధంగా కార్యాచరణ తయారు చేయాలన్నారు.. అన్ని కొనుగోలు కేంద్రాలలో ప్రస్తుతం స్టాక్ ఉన్న టార్పలిన్ వివరాలను సమగ్ర సమాచారంతో ఫార్మాట్ రూపొందించాలన్నారు కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీలను పెంచి వేగంగా కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఆటోమేటిక్ ప్యాడి క్లీనర్స్ ఉన్న మండలాలలో రైతులు ధాన్యం శుభ్రం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రవాణా లారీల విషయంలో సంబంధిత ట్రాన్స్పోర్ట్ అధికారులతో సమన్వయంతో ముందుకు పోవాలన్నారు. సీఎంఆర్ పెండింగ్ విషయంలో పౌర సరఫరాల అధికారులు దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఎ పి డి శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా పౌర సరఫరాధికారి నిత్యానంద్, డిఎం సివిల్ సప్లై జగదీష్, మార్కెటింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.









# ప్రజల భద్రత నేరాల నివారణకు కార్డెన్ సర్చ్

- తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్

**మనోహరాబాద్, నవంబర్ 12. సిరి న్యూస్) :** ప్రజల భద్రత, నేరాలను అరికట్టడానికి కమ్యూనిటీ కనెక్ట్ విత్ పీపుల్ కార్డెన్ సెర్చ్ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నామని తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ తెలిపారు. డి.ఎస్.పి ఆధ్వర్యంలో తూప్రాన్ సిఐ రంగకృష్ణ, స్థానిక ఎస్సై సుభాష్ గౌడ్ సమన్వయంతో బుధవారం మండలంలోని ముప్పిరెడ్డి పల్లి గ్రామంలో ముగ్గురు సీఐలు, 13 మంది ఎస్ఐలు, 12 మంది ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్ళు, 42 మంది పోలీసులు, 20 మంది ఆర్మీ రిజర్వుడ్ పోలీసులు పాల్గొని ఇంటింటికి సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీలలో 67 ద్విచక్ర వాహనాలు, నాలుగు ఫోర్ వీలర్ వాహనాలకు సరైన పత్రాలు లేనందున వాటిని స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. గ్రామంలో అనుమానస్పదంగా తిరుగుతున్న వ్యక్తుల వివరాలను సేకరించారు.. అలాగే ప్రతి ఒక్కరి ఆధార్ కార్డులను, గుర్తింపు కార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డిఎస్పీ మాట్లాడుతూ ప్రజల భద్రతను బలోపేతం చేయడం, గ్రామాలలో నేరాల నివారణ, చట్ట వ్యవస్థ పరిరక్షణ, పోలీసుల ప్రజల మధ్య నమ్మకం, భరోసా పెంపొందించడమే లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని ఆయన తెలిపారు. నేరాలు, మత్తు పదార్థాల వినియోగం, చట్ట విరుద్ధ కార్య కళాపాలను అరికట్టడమే పోలీసుల లక్ష్యం అన్నారు. మహిళల భద్రత, వృద్ధులు మరియు పిల్లల రక్షణ పై ప్రజలకు అవగాహన కల్పించారు. యువతలో చట్టపరమైన అవగాహన పెంపొందించడం కోసం పలు సూచనలు చేశారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గమనించి తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలని గ్రామస్తులను కోరారు. మత్తు పదార్థాల వినియోగం, సైబర్ మోసాలు, గృహహింస, మహిళలపై వేధింపుల వంటి నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఎల్లప్పుడూ పోలీసులు ప్రజల రక్షణ, శాంతి భద్రతల కోసం కట్టుబడి ఉన్నారని గుర్తు చేశారు. ఈ ప్రాంతంలో పరిశ్రమలు ఉన్నందున ఇతర రాష్ట్రాల నుండి వచ్చే కార్మికుల పూర్తి వివరాలను, ఆధార్ కార్డును పరిశీలించి నివాసగృహాలను అద్దెకు ఇవ్వాలని గ్రామస్తులకు తెలిపారు.



# బాల్య వివాహాలు ప్రోత్సహిస్తే కఠిన చర్యలు






**పెద్ద శంకరంపేట నవంబర్ 12 (సిరి న్యూస్):** పెద్ద శంకరంపేట మండల ఆఫీస్ నందు బాలల పరిరక్షణ, బాల్య వివాహాలపై అవగాహన మండల స్థాయిలో గ్రామ స్థాయిలో ఉన్న అధికారులకూ అందరికీ శిక్షణ ఇవ్వడం జరిగింది. ఇట్టి శిక్షణ కార్యక్రమాన్ని సి డి పి ఓ పద్మలత ప్రారంభించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ ఎంపీడీవో షాకిర్ అలీ పిల్లల హక్కుల గురించి తెలియజేసి వారికి మంచి భవిష్యత్తు ఇవ్వాలి అంటే వారికి సరైన పోషకాహారం, విద్య అందించాలి అని చెప్పడం జరిగింది. ముఖ్యంగా 18 సంవత్సరాల పిల్లలు స్కూల్లోనే ఉండాలి. బాల కార్మిక వ్యవస్థను రూపుమాపాలి అని చెప్పడం జరిగింది. ఐసిడిఎస్ సీడీపీఓ పద్మలత మాట్లాడుతూ మెదక్ జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చడంలో అందరి పాత్ర తప్పనిసరి అని తెలియజేయడం అన్నారు. ముఖ్యంగా 11 నుంచి 18 సంవత్సరాల పిల్లలందరి వివరాలు ప్రతి గ్రామంలో ఉన్న అంగన్వాడీ టీచర్, ఆశా కార్యకర్తకు, పంచాయతీ సెక్రటరీలకు సమాభవన సంఘాల లీడర్లకు తెలిసి ఉండాలి అన్నారు. పట్టణ ప్రాంతంలో అయితే అంగన్వాడీ టీచర్ తో పాటు ఆశ కార్యకర్త, కచ్చితంగా తెలిసి ఉండాలి అన్నారు. మండలం పరిధిలో అయితే మండల స్థాయి కమిటీలు ఎం సి పి సి కమిటీలు, గ్రామస్థాయిలో అయితే విసిపిసి కమిటీలు బాలల పరిరక్షణ కొరకు పనిచేస్తాయి అని తెలియ జేయడమైనది. తాసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎవరైనా బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే అట్టివారిపై శిక్ష తో పాటు జరిమానా విధించబడును. బాల్య వివాహాలు చేయడం వల్ల కలిగే నష్టాల గురించి వివరించారు మెడికల్ ఆఫీసర్ షరీఫ్ దిన్ మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం వల్ల తల్లి బిడ్డల మరణలు జరుగుతాయి. లేదా పుట్టిన పిల్లలు తక్కువ బరువు పిల్లలు, తీవ్రలోప పోషణ లో వున్న పిల్లలు పుడతారు కాబట్టి బాల్యవివాహాలు చేయకూడదు అని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి వచ్చిన అధికారులు అందరూ బాలలకు సంబంధించిన అన్ని చట్టాలు పై, అన్ని విషయాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో షాకీర్ ఆలీ , తాసిల్దార్ శ్రీనివాస్, ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి మెడికల్ ఆఫీసర్లుషరీఫ్ దిన్.. జిల్లా బాలల సంరక్షణ అధికారి నాగరాజు, సిబ్బంది శ్రీనివాస్ సాకిత్ కేంద్రం సిబ్బంది కళావతి మహిలా సాధికారత సిబ్బంది నాగమని , షి టీం విజయ్, ప్రేమల, ఐసిడిఎస్ సూపర్వైజర్లు పుష్పలత, శ్రీశైల,మండల పరిధిలో ఉన్న మొత్తం పంచాయతీ సెక్రటరీలు, ఆశ కార్యకర్తలు, అంగన్ వాడి కార్య కర్తలు సమ భావన సంఘాల వివో ప్రతినిధులు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# సన్నవడ్లకు బోనస్ రూ.500 చెల్లించాలి

- మెదక్ జిల్లా బిజెపి నాయకులు కోణం విఠల్



**పెద్ద శంకరంపేట నవంబర్ 12 సిరి న్యూస్) :** పెద్ద శంకరంపేట్.. రైతులు ఆరు నెలలు కష్టపడి పండించిన సన్న వడ్లకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ వెంటనే చెల్లించాలని మెదక్ జిల్లా బిజెపి నాయకులు కోణం విట్టల్ పేర్కొన్నారు.. బుధవారం పెద్ద శంకరంపేటలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సన్న వడ్లు పండిస్తే 500 రూపాయలు బోనస్ చెల్లిస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు రెండు పంటలు పండించిన వారికి 500 బోనస్ చెల్లించలేదని పేర్కొన్నారు.. ప్రస్తుతం రబ్బి సీజన్లో పండించిన పంటలకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతోపాటు సన్నబడ్లకు 500 రూపాయల బోనస్ను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.. రైతు ప్రభుత్వం అంటూ గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేసింది ఏమీ లేదని పేర్కొన్నారు.. ప్రస్తుతం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు ఇబ్బందులు పడుతున్నారని.. తేమశాతం పేరుతో అధికారులు రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు పండించిన పంటను వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఆయన పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో పేట మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్.. మండల ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణ.. బీజేవైఎం మండల అధ్యక్షుడు బొగుడాల కృష్ణ.. మండల బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నార్సింగి నుంచి వల్లభాపూర్ వరకు సర్వీస్ రోడ్డు నిర్మించాలి

- ప్రమాదాలను చెక్‌పెట్టాలి
- మాజీ జడ్పీటీసీ కృష్ణా రెడ్డి

**నార్సింగి, నవంబర్ 12 (సిరి న్యూస్) :** సరైన ప్రణాళిక లేకుండా జాతీయ రహదారి నిర్మించడం వల్లనే రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని మాజీ జెడ్పీటీసీ బాణాపురం కృష్ణా రెడ్డి మండిపడ్డారు. మంగళవారం రాత్రి జాతీయ రహదారి 44 వల్లభాపూర్ పై జరిగిన రోడ్డు ప్రమాదం లో వల్లభాపూర్ నివాసులు ఆయన ధర్మాపురం బాలమణి మృతి చెందగా, కొడుకు ధర్మారం రాములు కు తీవ్ర గాయాలై ప్రాణాపాయ స్థితిలో హైదరాబాద్ లో చికిత్స పొందు తుండడం పై మాజీ జెడ్పీటీసీ కృష్ణా రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గత మూడు నెలలో 4 రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకోగా పలువురు ప్రాణాలను కోల్పోయారని, ప్రమాదాలకు కారణం ప్రణాళికా లోపమేనని అన్నారు. నార్సింగి నుంచి వల్లభాపూర్ వరకు సర్వీస్ రోడ్డు నిర్మిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించ వచ్చని అన్నారు. నార్సింగి నుంచి నిర్మించిన సర్వీస్ రోడ్డు ను మరో 300 మీటర్లు పొడిగిస్తే ప్రమాదాలను నివారించ వచ్చని అన్నారు. దీని పై గతంలో కూడా సంభందిత అధికారులకు విన్నవించానని, ఇక్కడ తరచూ ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతున్నా ఇంత వరకు స్పందించక పోవడం విడ్డూరమని అన్నారు. మండల పరిధి లోని వల్లభాపూర్ తో పాటు వల్లూరు, కాసులాపూర్, శంభాపూర్ వద్ద రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా సంభవిస్తున్నాయని, సంబంధిత అధికారులు సరైన ప్రణాళిక వేసి సర్వీస్ రోడ్డు లేదా అవసరం ఉన్న చోట ఫ్లైఓవర్ బ్రిడ్జులు



నిర్మించాలని, ప్రమాదాలను నివారించాలని డిమాండ్ చేశారు. ప్రమాదాలు జరిగితే కుటుంబాలు రోడ్డున పడతాయని, వాహన దారులు రోడ్డు భద్రతా నియమాలు కచ్చితంగా పాటించాలని మాజీ జెడ్పీటీసీ బాణాపురం కృష్ణా రెడ్డి అన్నారు.




- సీడీపీవో స్వరూప

# బాల్య వివాహాలు ప్రోత్సహిస్తే కఠిన చర్యలు

**చేగుంట నవంబర్ 12 (సిరి న్యూస్) :** చేగుంట ఎంపీడీఓ కార్యాలయంలో బాల్యవివాహాల నిర్మూలన పై అవగాహన సదస్సు నిర్వహించిన సిడిపిఓ స్వరూప, అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ ఎంపీడీవో, తాసిల్దార్, స్థానిక ఎస్సై, ఎంఈఓ, ఎంపీ ఓ, వైద్యాధికారి, పిల్లల హక్కుల గురించి తెలియజేసి వారికి మంచి భవిష్యత్తు ఇవ్వాలి అంటే వారికి సరైన పోషకాహారం, విద్య అందించాలి. ముఖ్యంగా 18 సంవత్సరాల పిల్లలు స్కూల్లోనే ఉండాలి. బాల కార్మిక వ్యవస్థను రూపుమాపాలి, మెదక్ జిల్లాను చేగుంట మండలం ను బాల కార్మిక నిర్మూలన మండలం గా మార్చాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు, ఐసిడిఎస్ సీడీపీఓ స్వరూప మాట్లాడుతూ మెదక్ జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చడంలో అందరి పాత్ర తప్పనిసరి అని . ముఖ్యంగా 11 నుంచి 18 సంవత్సరాల పిల్లలందరి వివరాలు ప్రతి గ్రామంలో ఉన్న అంగన్వాడీ టీచర్, ఆశా కార్యకర్తకు, పంచాయతీ సెక్రటరీలకు సమాభవన సంఘాల లీడర్లకు తెలిసి ఉండాలి అన్నారు. పట్టణ ప్రాంతంలో అయితే అంగన్వాడీ టీచర్ తో పాటు ఆశ కార్యకర్త, కచ్చితంగా తెలిసి ఉండాలి అన్నారు. మండలం పరిధిలో అయితే మండల స్థాయి కమిటీలు ఎం సి పి సి కమిటీలు, గ్రామస్థాయిలో అయితే విసిపిసి కమిటీలు బాలల పరిరక్షణ కొరకు పనిచేస్తాయి అని తెలియ చేసారు, తాసిల్దార్ శివప్రసాద్ మాట్లాడుతూ ఎవరైనా బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే అట్టి వారిపై శిక్ష తో పాటు జరిమానా విధించబడుతుందని . బాల్య వివాహాలు చేయడం వల్ల కలిగే నష్టాల గురించి వివరించారు మెడికల్ ఆఫీసర్ అన్వోద్దిన్ మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం వల్ల తల్లి బిడ్డల మరణలు జరుగుతాయి. లేదా పుట్టిన పిల్లలు తక్కువ బరువు పిల్లలు, తీవ్రలోప పోషణ లో వున్న పిల్లలు పుడతారు కాబట్టి బాల్యవివాహాలు చేయకూడదు అని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి వచ్చిన అధికారులు అందరూ బాలలకు సంబంధించిన అన్ని చట్టాలు పై, అన్ని విషయాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిన్న రెడ్డి , తాసిల్దార్ శివప్రసాద్ ఎస్ఐ చైతన్య కుమార్ రెడ్డి మెడికల్ ఆఫీసర్ అన్వోద్దిన్ ..జిల్లా బాలల సంరక్షణ అధికారి, సిబ్బంది , ఎంపీవో ప్రశాంత్,ఐసిడిఎస్ సూపర్వైజర్ సువర్ణ శైని, ఎన్జీవో ఆర్గనైజర్ యాదగిరి, పంచాయతీ సెక్రటరీలు, ఆశ కార్యకర్తలు, అంగన్ వాడి కార్యకర్తలు, వివో ప్రతినిధులు,అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా బీసీల ధర్మపోరాట దీక్షలో పాల్గొనాలి

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి యాదగిరి



**నార్సింగి, నవంబర్ 12 (సిరి న్యూస్) :** బీసీ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్థానిక ఎస్బీఐ చౌరస్తా వద్ద బీసీల ధర్మ పోరాట దీక్ష కార్యక్రమం గురువారం రోజున నిర్వహిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికలలో న్యాయ బద్ధమైన 42 శాతం రిజర్వేషన్ల సాధనకై గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు దీక్ష చేస్తున్నామని అన్నారు. బీసీల హక్కుల సాధన కోసం చేస్తున్న ధర్మ పోరాట దీక్షలో రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీ సంఘాల నాయకులు, బీసీ కుల సంఘాల నాయకులు, బీసీ మేధావులు, బీసీ ఉద్యోగస్తులు, ప్రజా సంఘాల నాయకులు, బీసీ మహిళలు, బీసీ యువత, బీసీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఈరప్ప యాదగిరి యాదవ్ పిలుపునిచ్చారు.

## ఘనంగా హనుమాన్ వార్షికోత్సవం

- ప్రతిఒక్కరిలో ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి
- శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి



**కొల్చారం నవంబర్ 12 (సిరి న్యూస్) :** మండల కేంద్రంలో కొల్చారం లోని హనుమాన్ ఆలయం 18వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి ఆధ్వర్యంలో బుధవారం ఆంజనేయస్వామికి తమలార్చన క్షీరాభిషేకం నిర్వహించారు .భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్ధ ప్రసాదాలు అన్న ప్రసాద వితరణ స్వీకరించారు. ఈ సందర్భంగా మాధవానంద సరస్వతి స్వామి మాట్లాడుతూ దైవం మీద మనసు కేంద్రీకరిస్తే ఆనందాన్ని పొందవచ్చని అన్నారు .తాత్కాలిక సంతోషాలతో పాకులాడవద్దని ఆయన అన్నారు . ఫోటో 12 ఎన్ఎస్పి 400 భక్తులను ఉద్దేశించి మాట్లాడుతున్న మాధవానంద సరస్వతి స్వామి

# ఉపాధ్యాయుడికి సన్మానం




తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని పదవ వార్డు బ్రాహ్మణపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు మహేందర్ రెడ్డికి ఎన్ టి యు రాష్ట్ర టీచర్ యూనియన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా బుధవారం రోజు స్కూల్ లో సన్మానించిన గ్రామస్తులు గతంలో నేను చేసిన సేవ కార్యక్రమాలు తల్లిదండ్రి లేని పిల్లలకు ఆర్థిక సహాయం అదేవిధంగా వికలాంగుడు అయినటువంటి విద్యార్థికి వీల్ చైర్ అందించడం జరిగింది రాబోయే రోజుల్లో కూడా అనేక రకాలైన సేవా కార్యక్రమాలు చేపడుతానని తెలిపారు నా తోటి ఉపాధ్యాయులకు హెడ్ మాస్టర్ గారికి ధన్యవాదాలు తెలిపిన ఉపాధ్యాయుడు మహేందర్ రెడ్డి.. ఎన్ టి యు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక అయినందుకు సన్మానించిన గ్రామ నాయకులు యువకులు ఎల్లారెడ్డి నాగేందర్ రెడ్డి సాయి రెడ్డి సులోచన బాబుగౌడ్ యాదగిరి సిద్దా గౌడ శ్రీధర్ గౌడ్ పాల్గొన్నారు

# స్నేహబంధు ఆధ్వర్యంలో అన్నదానం




**నర్సాపూర్ నవంబర్ 12 (సిరి న్యూస్) :** లైన్స్ క్లబ్ ఆఫ్ నర్సాపూర్ స్నేహ బంధు ఆధ్వర్యంలో బుధవారం నర్సాపూర్ పట్టణంలోని గవర్నమెంట్ హాస్పిటల్ లో లైన్స్ క్లబ్ అధ్యక్షులు మణికొండ రాఘవేంద్రరావు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది లైన్స్ క్లబ్ ఆఫ్ నర్సాపూర్ స్నేహబంధం తరపున వివిధ ప్రాంతాల నుండి ఆసుపత్రికి వచ్చిన రోగులకు ప్రతి వారం అన్నదాన పెట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ డాక్టర్ అశోక్ కుమార్ క్లబ్ ట్రెజరర్ వెంకట్ స్వామి గౌడ్ ,మాజీ ప్రెసిడెంట్ మంద జైపాల్ ,లవంగం శ్రీనివాస్ మాణిక్యం గౌడ్ వైకుంఠం సుధాకర్ మొదలైన క్లబ్ సభ్యులు పాల్గొనడం జరిగింది..

# పేరుకు చిలిపిచేడ్ మండలం

- కరెంటు లేక ప్రభుత్వ కార్యాలయాల్లో నిలిచిపోయిన సేవలు

**చిలిపిచెడ్ నవంబర్ 12, సిరి న్యూస్) :** చిలిపి చెడ్ మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలకు మీసేవ కేంద్రానికి కరెంటు సరఫరా లేకపోవడంతో వివిధ గ్రామాల నుంచి వచ్చినటువంటి బాధితులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. మంగళవారం చిలిపి చెడు తాసిల్దార్ కార్యాలయంలో ఎంపీడీవో, పోలీస్ స్టేషన్, మీసేవ, మండల కేంద్రమైన కరెంటు లేక పోవడంతో లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేశారు. తాసిల్దార్ కార్యాలయం వద్దకు వచ్చినటువంటి భూమి రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి వచ్చినటువంటి రైతులు చెట్ల కింద అక్కడక్కడ పలుచోట్ల కూర్చున్నారు. తహసిల్ లో ఉద్యోగులు చీకట్లో విధులు నిర్వహించారు ఉదయం మధ్యాహ్నం సమయంలో కరెంటు లేకపోవడంతో అధికారులు లబ్ధిదారులు మీసేవ నిర్వాహకులు తలలు పట్టుకున్నారు ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి విద్యుత్ సరఫరా కొనసాగించాలని రైతులు లబ్ధిదారులు మీసేవకు వచ్చినటువంటి నిర్వాహకులు కోరుతున్నారు ఈ విషయంపై విద్యుత్ శాఖ ఏఈ కి తాసిల్దార్ ఫోన్ చేసి సరైన సమాధానం ఇవ్వడం లేదని తాసిల్దార్ సహదేవు తెలిపారు ప్రతిరోజు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగడంతో పనులు చేయడం కష్టంగా ఉందని ప్రతిరోజు విద్యుత్ కోతలు లేకుండా కరెంటు సరఫరా చేసే ప్రతి లబ్ధిదారుడికి సేవలు చేయడానికి అనుకూలంగా ఉంటుందన్నారు.

# ఆసియా యూనివర్సిటీ ర్యాంకింగ్స్
# 2026లో ఐఐటీహెచ్ 270వ స్థానం




- భారతదేశంలోని టాప్ 10 ఐఐటీలలో చోటు

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 12 (సిరి న్యూస్) :** ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్ ఆసియా యూనివర్సిటీ ర్యాంకింగ్స్ 2026లో 270వ స్థానాన్ని సాధించింది. ఇది గత సంవత్సరం సాధించిన 320వ స్థానంతో పోలిస్తే 50 స్థానాల గణనీయమైన పురోగతి. ఈ ఫలితంతో ఐఐటీహెచ్ భారతదేశంలోని టాప్ 10 ఐఐటీలలో స్థానం దక్కించుకుని, ప్రపంచవ్యాప్తంగా పరిశోధన, ఆవిష్కరణ, అకాడెమిక్ విశిష్టతలతో ఎదుగుతున్న అగ్రగామి విద్యాసంస్థగా నిలిచింది. క్యూఎస్ ఆసియా ఫ్యాక్ట్ షీట్ ప్రకారం, ఐఐటీహెచ్ అనేక కీలక సూచికల్లో సానుకూల పురోగతి సాధించింది. ముఖ్యంగా ఎంప్లాయర్ రిప్యూటేషన్లో ఉన్నత స్థాయి వృద్ధి కనిపించింది, ఇది సంస్థపై అంతర్జాతీయ నియామకదారుల నమ్మకాన్ని ప్రతిబింబిస్తుంది. అకాడెమిక్ రిప్యూటేషన్ కూడా గణనీయంగా పెరిగి, గ్లోబల్ అకాడెమిక్ కమ్యూనిటీలో ఐఐటీహెచ్ ప్రతిష్ఠను మరింత బలపరిచింది. ఈ సందర్భంలో ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్. మూర్తి మాట్లాడుతూ పరిశోధనలో అగ్రగామిత్వం, ఆవిష్కరణాత్మక విద్యా విధానాల ద్వారా ఐఐటీహెచ్ ఆసియాలో వేగంగా ఎదుగుతోంది. ఈ గ్లోబల్ గుర్తింపు సాంకేతికత, సృజనాత్మకత, సమాజంపై ప్రభావాన్ని కలిపిన ప్రపంచ స్థాయి విద్యాసంస్థ నిర్మాణం వైపు మా ప్రయాణాన్ని ప్రతిబింబిస్తుంది. క్యూఎస్ఆసియా ర్యాంకింగ్స్‌లో ఈ అభివృద్ధి, పరిశోధన నాణ్యత, అంతర్జాతీయ భాగస్వామ్యాలు, ఫలితాలపై ఆధారిత విద్య వంటి అంశాలపై ఐఐటీహెచ్ తీసుకున్న వ్యూహాత్మక దిశను ప్రతిబింబిస్తుంది. ఇది ఆసియాలో అత్యంత చురుకైన వేగంగా ఎదుగుతున్న విద్యాసంస్థలలో ఐఐటీహెచ్ స్థానాన్ని మరింత ముందుకు తీసుకెళ్తోంది.



- మాజీ ఎంపీటీసీ దండు నాగభూషణం
- చిత్రపటాన్ని తొలగించడం అమానుషం కురుమ సంఘం అధ్యక్షుడు బోడోల్ల మల్లేశం

# తాలెల్మలో దొడ్డి కొమురయ్య
# విగ్రహం ప్రతిష్ఠించాలి

**అందోల్, నవంబర్ 12 (సిరిన్యూస్) :** అందోలు మండలం తాలెల్మ గ్రామంలో తెలంగాణ తొలి దశ అమరవీరుడు దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని కురుమ సంఘం నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు డిమాండ్ చేశారు. తాలెల్మ గ్రామ కురుమ సంఘం కార్యాలయానికి సమీపంలోని ఖాళీ స్థలంలో దొడ్డి కొమురయ్య స్మారక చిహ్నం నిర్మించాలని సంఘం సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించినట్లు తెలిపారు. ఆ నిర్ణయానికి అనుగుణంగా నవంబర్ 4, 2025న చిత్రపట ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్న సమయంలో గ్రామపంచాయతీ సెక్రటరీ ఆ చిత్రపటాన్ని తొలగించారని తెలిపారు. ఈ చర్యను తీవ్రంగా ఖండించిన కురుమ సంఘం అధ్యక్షుడు బోడోల్ల మల్లేశం మాట్లాడుతూ స్వాతంత్ర్య స్ఫూర్తికి ప్రతీక అయిన దొడ్డి కొమురయ్య చిత్రపటాన్ని తొలగించడం అమానుషం. మా మనోభావాలను దెబ్బతీసే చర్య ఇది అన్నారు. మాజీ ఎంపీటీసీ దండు నాగభూషణం మాట్లాడుతూ పంచాయతీ సెక్రటరీ తక్షణమే దొడ్డి కొమురయ్య చిత్రపటాన్ని తిరిగి ప్రతిష్ఠించి, ఆయన విగ్రహాన్ని అదే స్థలంలో ఏర్పాటు చేయాలి. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు సాబాది రవి, గొర్ల కాపరుల సంఘం అధ్యక్షులు గడ్డమీది విట్టల్, మాజీ కురుమ సంఘం అధ్యక్షులు పడకంటి మల్లేశం, గూడెం కిష్టయ్య, పులకంటి మల్లేశం, బోడోల్ల యాదయ్య, రాజయపేట మల్లేశం, సాబాది శంకర్, దండు బీరప్ప, గడ్డమీది దశరథ, సాబాది యాదయ్య, దుర్గేష్, శివరాజు, సంతోష్, శివకుమార్, కృష్ణ, అశోక్, శంకర్, అంజయ్య, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



## మండల పంచాయతీ అధికారిగా
# సోమిరెడ్డి రవీందర్ రెడ్డి బాధ్యతల స్వీకరణ



**అందోల్ నవంబర్ 12 (సిరిన్యూస్) :** అందోల్ మండలం పంచాయతీ అధికారిగా సోమిరెడ్డి రవీందర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించాడు. ఇటీవల జరిగిన టి ఎస్పీ ఎస్సి నిర్వహించిన గ్రూప్ టు పరీక్ష ద్వారా మండల పంచాయతీ అధికారిగా సెలెక్ట్ అయ్యారు. అందోల్ మండలం కు పంచాయతీ అధికారిగా పోస్టింగ్ ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు. వీరికి మండల కార్యాలయ అధికారులు, పంచాయతీ అధికారులు కార్యదర్శులు కార్యాలయ సిబ్బంది అందరూ బాధ్యతలు చేపట్టిన సోమిరెడ్డి రవీందర్ రెడ్డి కీ ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు.

# కాంగ్రెస్ పాలనలోనే
# అన్నివర్గాల ప్రజలకు న్యాయం

- వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన టీజీఐఐసీ చైర్ పర్సన్



**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 12 (సిరి న్యూస్) :** టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి బుధవారం కొండాపూర్, గొల్లపల్లిలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. దీంతో పాటు అలియాబాద్ లో రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించనున్న పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలన లోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం గత పదేళ్ల లో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, రైతులకు ఒకే సారి రుణమాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ ది అన్నారు. ఆరు గ్యారెంటీలలో బాగంగా మహిళలకు ఉచిత బస్ సౌకర్యంతో పాటు 200 యూనిట్స్ ఉచిత విద్యుత్, రూ 500 కే సిలిండర్ ను అందించడం జరుగుతుంది. ప్రభుత్వం రేషన్ షాప్ ల ద్వారా ప్రతి ఇంటికి సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తుంది. కొనుగోలు కేంద్రాలలో ప్రతి చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. ఈ సందర్భంగా రైతులు దళారులను నమ్మి మోస పోవద్దని సూచించారు.

# సాంకేతిక విధానంలో
# అల్లంసాగుపై రైతులకు అవగాహన




**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 12 (సిరి న్యూస్):** శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోని సంగారెడ్డి లోని ఫల పరిశోధన స్థానంలో సాంకేతిక విధానంలో అల్లం సాగు పై సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వికారాబాద్ జిల్లా నుండి 50 మంది అల్లం సాగు చేసే రైతులు పాల్గొన్నారు. ఎఫ్ఆర్ఎస్ సీనియర్ శాస్త్రవేత్త, హెడ్.డా.వి.సుచిత్ర మాట్లాడుతూ అల్లంలో నిల్వ ఆధారిత ఉత్పత్తుల గురించి వివరించారు. ఏపిఈడిఏ నుండి వచ్చిన ఖాదర్ బాషా ఎగుమతి, మార్కెటింగ్ గురించి వివరించారు.. అల్లాన్ని సాంకేతికంగా ఏ విధంగా సాగు చెయ్యాలో ఏడిహెచ్ పండరి, శాస్త్రవేత్త డా.హారికాంత్ వివరించారు. ఈ కార్యక్రమంలో జామ, సీతఫలం రకాల ప్రదర్శన కూడా ఏర్పాటు చేయడం జరిగింది, చివరిగా ఎఫ్ ఆర్ ఎస్ లో అల్లం ఏ విధంగా సాగు చేస్తున్నారో రైతులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఏడిహెచ్ సంగారెడ్డి, పండరి, ఏడిఏ, సంగారెడ్డి శ్రీదేవి, వికారాబాద్ హెచ్ఓ యమున, సంగారెడ్డి హెచ్ఓ సునీత రోస్ ఫల పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు హరికాంత్, నితీష్, మాధవి పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.